# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

సంపుటి : 9 సంచిక : 66 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 12 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 66 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 12 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## కార్యకర్తే అధినేత... అధికారంలో ఉన్నాం అని నిర్లక్ష్యం వద్దు

- టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో నారా లోకేశ్ కీలక సమావేశం
- ఈ నెలాఖరులోగా పార్టీ, నామినేటెడ్ పదవులన్నీ భర్తీ చేస్తామని ప్రకటన
- ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ నిర్వహించి సమస్యలు తీర్చాలని స్పష్టీకరణ
- వైసీపీ హయాంలోని అక్రమ కేసులను సమీక్షించి న్యాయం చేస్తామని హామీ
- ఇంఛార్జ్ మంత్రులు, మిత్రపక్షాలతో సమన్వయంగా పనిచేయాలని సూచన



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన అధినేతలని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందని మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, నాయకులకు ఆయన పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

"టీడీపీ సిద్ధాంతం ప్రకారం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ విధానం పక్కాగా అమలవ్వాలి. ప్రతీ కార్యకర్తకు తగిన గౌరవం, ప్రాధాన్యం దక్కేలా చూడాలి. అధికారంలోకి వచ్చామన్న భావనతో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత కసితో, పట్టుదలతో పనిచేశామో, ఇప్పుడు అంతకుమించిన ఉత్సాహంతో పనిచేసి కార్యకర్తలకు అండగా నిలవాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలకు, కార్యకర్తలకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

**నెలాఖరులోగా పదవుల భర్తీ**

ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు తప్పనిసరిగా 'గ్రీవెన్స్' కార్యక్రమాలు నిర్వహించాలని లోకేశ్ ఆదేశించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని తమ స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులను ఈ నెలాఖరులోగా భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

వివరాలు 2లో..

## అది భక్తి కాదు... రాజకీయ నటన

### పవన్ కల్యాణ్ పై రోజా ఫైర్

- సనాతన ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు... మండిపడ్డ రోజా
- పవన్ ఆందోళనంతా రాజకీయ నటన అని విమర్శ
- చంద్రబాబును రక్షించడానికే ధర్మంపై మాట్లాడుతున్నారని ఆరోపణ
- పవన్ ప్రసంగాల్లో చిత్తశుద్ధి లోపించిందని వ్యాఖ్య
- తిరుమలకు బోర్డులు కాదు నిజాయతీ అవసరమని స్పష్టం
- ముందు నిలకడగా ఉండటం నేర్చుకోవాలని పవన్‌కు హితవు




పెన్ పవర్ డెస్క్:సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. తాజాగా, ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి రోజా కూడా పవన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

వివరాలు 2లో..



## అమరావతి విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్...

### ఏపీ సమస్యలు వివరించిన సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భేటీ
- గంటపాటు కొనసాగిన కీలక సమావేశం
- రాష్ట్రంలో వ్యవసాయం, సాగునీటి అంశాలపై చర్చ
- మొంథా తుపాను నష్టాన్ని వివరించిన ముఖ్యమంత్రి
- రైతుల కోసం రూ. 695 కోట్ల అదనపు నిధులు కోరిన సీఎం
- తోతాపూరి రైతులకు రూ. 100 కోట్లు విడుదల చేయాలని వినతి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భేటీ అయ్యారు. చంద్రబాబు ఆహ్వానం మేరకు శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం నాడు అమరావతిలోని సీఎం క్యాంపు

వివరాలు 2లో..

## ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

### భూటాన్ నుంచి మోదీ హెచ్చరిక

- ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారులో భారీ పేలుడు
- భూటాన్ పర్యటన నుంచే తీవ్రంగా స్పందించిన ప్రధాని
- బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంటుందని భరోసా



పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన కుట్రదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 13 మంది మరణించగా, 20 మంది గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు రోజుల

వివరాలు 2లో..

## బీహార్‌లో మళ్లీ ఎన్డీయే ప్రభంజనం...

### ముక్తకంఠంతో చెబుతున్న ఎగ్జిట్ పోల్స్!

- బీహార్ లో నేడు ముగిసిన రెండో విడత పోలింగ్
- ఎగ్జిట్ పోల్స్ వెల్లడి.. ఎన్డీయేకు భారీ మెజారిటీ అంచనా
- మహాగట్బంధన్‌కు నిరాశ తప్పదంటున్న సర్వేలు
- పనిచేయని ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' ఫ్యాక్టర్
- ఎన్డీయే వైపు భారీగా మొగ్గు చూపిన మహిళా ఓటర్లు
- దాదాపు అన్ని సర్వేల్లోనూ బీజేపీ కూటమికే పట్టం

వివరాలు 2లో..




## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్... ఆరుగురు మావోయిస్టుల మృతి



- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఘటన
- భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- మావోయిస్టుల ఉనికి తగ్గిపోయిందన్న బస్తర్ రేంజ్ ఐజీ
- తప్పించుకున్న మావోల కోసం అడవులను జల్లెడ పడుతున్న బలగాలు

పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ ఎన్నికపై బెట్టింగ్



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై వందల కోట్ల రూపాయల బెట్టింగ్...!
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హొరాహొరీ
- ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగులు బీహార్ ఎన్నికల ఫలితాలపై కూడా బెట్టింగులు

పెన్ పవర్ డెస్క్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అది .కారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తుండటం, అత్యధికంగా సెటిలర్ ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావడంతో ఈ ఉప ఎన్నికకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

వివరాలు 2లో..

## నేను మాటిస్తున్నా.. ఢిల్లీ పేలుళ్లకు కారణమైన ఏ ఒక్కరినీ వదలిపెట్టం



పెన్ పవర్ డెస్క్:: దేశంలో సంచలనం సృష్టించిన ఢిల్లీ పేలుళ్ల ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పేలుళ్లకు బాధ్యులైన ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నిందితులను చట్టం ముందు నిలబెడతామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నానని అన్నారు. ఢిల్లీ పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దర్యాప్తు సంస్థలు ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నాయని తెలిపారు. విచారణ పూర్తి కాగానే నివేదిక ఆధారంగా

వివరాలు 2లో..

## విజయనగరం ఉగ్ర కుట్ర కేసు... ఇద్దరిపై చార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

- ఏపీ, తెలంగాణ టెర్రర్ కుట్ర కేసులో ఇద్దరిపై చార్జిషీట్
- సోషల్ మీడియా ద్వారా యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షిస్తున్నారని ఆరోపణ
- నిందితుల్లో ఒకరు విజయనగరం వాసి, మరొకరు హైదరాబాద్ వాసి
- విశాఖ నేవీ గూఢచర్యం కేసులో మరో ఇద్దరు దోషులకు జైలుశిక్ష
- నిందితులకు 5 ఏళ్ల 10 నెలల సాధారణ జైలుశిక్ష ఖరారు
- యూఏపీఏ, అధికార రహస్యాల చట్టం కింద శిక్ష విధించిన కోర్టు

వివరాలు 2లో..




## తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు... హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

- సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలంటూ పవన్ కల్యాణ్ ట్వీట్
- తిరుపతి లడ్డూ కేవలం ప్రసాదం కాదు, అది ఒక ఉమ్మడి భావోద్వేగం అని వెల్లడి
- సనాతన ఆచారాలను ఎగతాళి చేయడం కోట్ల మంది నమ్మకాన్ని దెబ్బతీయడమేనని వ్యాఖ్యలు
- లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..

## ఓ మై గాడ్... నాకు నిజంగా ఆశ్చర్యం వేస్తోంది

### పవన్ కల్యాణ్ పై అంబటి రాంబాబు ఫైర్

- తిరుపతి, సింహాచలంలో భక్తులు చనిపోయినప్పుడు పవన్ ఎక్కడ ఉన్నారన్న అంబటి
- టీడీపీ నేత వద్ద లక్షల కిలోల గోమాంసం దొరికితే ఎందుకు స్పందించలేదని ప్రశ్న
- వైసీపీ ర్యాలీలకు ముందు చంద్రబాబు చెప్పినట్టే పవన్ ట్వీట్లు చేస్తున్నారా? అంటూ ఆగ్రహం
- సనాతన ధర్మ యోధుడినని చెప్పుకోవడం వెనుక ఉన్న నిజ స్వరూపం ఇదేనా? అంటూ ట్వీట్



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఎన్డీయే గెలిచినా నితీష్ కి ఛాన్స్ ఎంతవరకు ?

బీహార్ సీఎం గా గత రెండు దశాబ్దాలుగా నితీష్ కుమార్ పాలిస్తున్నారు. మధ్యలో కొన్ని నెలలు తప్ప 2005 నుంచి ఆయనే బీహార్ సీఎం గా ఉన్నారు. 2020లో ఎన్డీయే కూటమితో జత కట్టి నితీష్ సీఎం అయ్యారు. ఈసారి కూడా ఆయన ఎన్డీయేతో కలిసే ఎన్నికలకు వెళ్ళారు. అయితే ఈసారి ఎన్నికలు మొదలైన దగ్గర నుంచి నితీష్ మళ్ళీ సీఎం కారు అని విపక్షం ప్రచారం చేస్తూ వచ్చింది. అంతే కాదు రాజకీయ విశ్లేషణలు అలాగే వెలువడ్డాయి. ఇక చూస్తే మంగళవారంతో రెండవ విడత పోలింగ్ ముగిసింది. ఈ నెల 14న ఫలితాలు రానున్నాయి.

**వార్ వన్ సైడేనా :**

ఇలా పోలింగ్ ముగిసిందో లేదో ఎగ్జిట్ పోల్స్ సర్వేలు ఒక్కోటిగా బయటకు వచ్చాయి. బీహార్ లో ఎవరు అధికారం చేపడతారు అన్నది చూస్తే కనుక ఎన్డీయేకే అవకాశాలు అన్నీ దాదాపుగా అనేక సర్వే ఏజెన్సీలు గట్టిగానే చెప్పేశాయి. ఒక విధంగా చెప్పాలీ అంటే వార్ వన్ సైడ్ గా సాగింది అని అంటున్నారు. మహా ఘట్ బంధన్ ఈసారి తప్పకుండా పవర్ లోకి వస్తుందని భావించినా ఏ ఒక్క సర్వే కూడా అధికారంలోకి దరిదాపుల్లోకి వస్తుందని తేల్చి చెప్పలేదు. దాంతో ఎన్డీయే గెలుపు ఖాయమని ప్రచారం ఊపందుకుంది.

**కొత్త చర్చ :**

ఇక బీహార్ లో ఎవరు సీఎం అవుతారు అన్నది కొత్త చర్చగా ముందుకు వస్తోంది. ఎన్డీయే గెలిస్తే నితీష్ కుమార్ సీఎం అని అంతా అనుకుంటున్నారు. కానీ బిగ్ ట్విస్ట్ ఏమైనా ఉంటుందా అన్నదే ఇపుడు హాట్ డిబేట్ కి కారణం. బీజేపీ అయితే బీహార్ సీఎం పదవి మీద కన్నేసింది అని చాలా కాలంగా చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి కీలకంగా ఉన్నారు. ఆయన బీహార్ ఎన్డీయేలో అత్యంత ముఖ్య పాత్ర సైతం పోషిస్తున్నారు. పేరు చెప్పకపోయినా ఆయననే బీజేపీ ప్రాజెక్ట్ చేస్తూ వస్తోంది. ఎన్డీయే ఎన్నికల మ్యానిఫెస్టో సైతం నితీష్ కుమార్ తో కలసి ఆయన ఆవిష్కరించారు. దాంతో ఆయనకు అవకాశాలు ఉన్నాయా అన్నదే కొత్త చర్చ.

**జేడీయూ బెటర్ పొజిషన్ :**

అయితే ఎగ్జిట్ పోల్ సర్వేలు చూస్తే కనుక గతం కంటే ఎన్డీయేకు ఎక్కువ సీట్లు వస్తాయని తేల్చాయి. అందులో బీజేపీతో పాటు జేడీయూ సైతం మంచి పర్ఫార్మెన్స్ చేసిందని కనిపిస్తోంది. ఆ విధంగా విశ్లేషణలు కూడా ఉన్నాయి. అయితే ఈ సర్వేలలో పేర్కొన్న మేరకు ఎన్డీయేకు 160 సీట్ల దాకా వస్తే మాత్రం నితీష్ కుమార్ సీఎం కాకపోవచ్చు అని అంటున్నారు. అపుడు బీజేపీకి చెందిన వారే సీఎం గా ఉంటారు అని అంటున్నారు. జేడీయూలో కొంత అసంతృప్తి ఉన్నా దానిని దాటుకుని ముందుకు వెళ్ళే సంఖ్యా బలం ఎన్డీయేకు ఈ లార్జ్ నంబర్ తో ఉంటుందని అంటున్నారు. అలా కాకుండా నంబర్ ఏ 130 దగ్గరలో ఆగిపోతే మాత్రం నితీష్ కుమార్ కి చాన్స్ రావచ్చు అన్నది మరో చర్చ. మొత్తానికి చూడాల్సి ఉంది. ఎన్డీఏ గెలిస్తే కనుక నితీష్ కుమార్ సీఎం అవుతారా లేక కొత్త సీఎం వస్తారా అన్నది.

# అది భక్తి కాదు... రాజకీయ నటన

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్ ధర్మం గురించి మాట్లాడటం కేవలం రాజకీయ నటన అని, అందులో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆమె ఆరోపించారు."పవన్ కళ్యాణ్ గారూ, మీరు పవిత్రత, ధర్మం గురించి మాట్లాడిన ప్రతీసారి మీ పక్షపాత వైఖరి స్పష్టంగా బయటపడుతుంది. మీ ఆందోళన కేవలం ఎంపిక చేసుకున్న అంశాలకే పరిమితమని తెలిసిపోతుంది. తిరుమలలో భక్తులు చనిపోయినప్పుడు గానీ, వ్యవస్థలో తీవ్రమైన లోపాలు బయటపడినప్పుడు గానీ మీ నోరు పెగలలేదు. కానీ, ఎప్పుడైతే చంద్రబాబుకు ఒక రక్షణ కవచం అవసరమవుతుందో, అప్పుడు హఠాత్తుగా మీరు ధర్మం గురించి ప్రవచనాలు మొదలుపెడతారు.దీన్ని భక్తి అనరు, స్వచ్ఛమైన రాజకీయ నటన అంటారు. మీరు నిజాయతీ గురించి మాట్లాడతారు, కానీ నిజాయతీ అంటే మనకు అసౌకర్యంగా ఉన్నప్పుడు కూడా నిజాన్ని నిర్భయంగా చెప్పగలగడం. మీరు ఆ పని ఎప్పుడూ చేయలేదు. మీ సొంత మిత్రపక్షాల నుంచి జవాబుదారీతనం రాబట్టాల్సిన సమయం వచ్చినప్పుడు మౌనంగా ఉంటూ, సులభమైన లక్ష్యాలను ఎంచుకుని విమర్శలు చేస్తారు. అందుకే మీ ధర్మోపన్యాసాలు డొల్లగా వినిపిస్తున్నాయి.ధర్మం గురించి గొప్ప ప్రసంగాలు ఎవరైనా ఇవ్వగలరు. కానీ అసలైన అవసరం వచ్చినప్పుడు దాని కోసం నిలబడే ధైర్యం ఎవరికి ఉంది అన్నదే అసలైన ప్రశ్న. ఆ పరీక్షలో మీరు ప్రతీసారీ విఫలమయ్యారు. తిరుమల సమస్యలను ఏదో ఒక బోర్డు లేదా కమిటీ పరిష్కరించదు. చిత్తశుద్ధి, నిజాయతీ మాత్రమే పరిష్కరించగలవు. కానీ ఆ రెండూ మీ రాజకీయాల్లో కొరవడ్డాయి.ఇతరులకు నీతులు చెప్పే ముందు, ముందు మీరు నిలకడగా ఉండటం నేర్చుకోండి. తిరుమలకు కావాల్సింది చిత్తశుద్ధి... మీలాంటి వారి స్క్రిప్టెడ్ ఆక్రోశాలు కాదు" రోజా హితవు పలికారు.

# విజయనగరం ఉగ్ర కుట్ర కేసు... ఇద్దరిపై చార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన విజయనగరం టెర్రర్ కుట్ర కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కీలక ముందడుగు వేసింది. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులపై విశాఖపట్నంలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో మంగళవారం చార్జిషీట్ దాఖలు చేసింది. నిందితుల్లో ఒకరు విజయనగరం జిల్లాకు చెందిన సిరాజ్ ఉర్ రహ్మాన్ కాగా, మరొకరు తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ సమీర్.

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా దేశవ్యాప్తంగా యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు ప్రాంతాల్లో దాడులకు కుట్ర పన్నారనేది వీరిపై ప్రధాన ఆరోపణ. ఈ మేరకు వారిపై భారతీయ న్యాయ సంహిత , పేలుడు పదార్థాల చట్టం, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ) కింద అభియోగాలు నమోదు చేశారు.

గత మే 16, 17 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ పోలీసులు సిరాజ్, సమీర్‌లను అరెస్ట్ చేశారు. అనంతరం కేసు తీవ్రత దృష్ట్యా ఎన్ఐఏ దర్యాప్తును చేపట్టింది. నిందితులు ఐసిస్ భావజాలంతో ప్రభావితమై, ఇన్‌స్టాగ్రామ్, సిగ్నల్ వంటి యాప్‌లలో పలు గ్రూపులు క్రియేట్ చేసి వందలాది మంది యువతను లక్ష్యంగా చేసుకుని విద్వేష ప్రచారానికి పాల్పడినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. దేశ సమగ్రత, భద్రత, మత సామరస్యానికి భంగం కలిగించేలా వీరి కార్యకలాపాలు సాగాయని అధికారులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది.

**నేవీ గూఢచర్యం కేసులో ఇద్దరికి జైలుశిక్ష**

ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌తో సంబంధాలున్న విశాఖపట్నం నేవీ గూఢచర్యం కేసులో మరో ఇద్దరు నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు శిక్ష ఖరారు చేసింది. విశాఖపట్నం జిల్లాకు చెందిన కలవలపల్లి కొండబాబు,

హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లాకు చెందిన అవినాశ్ సోమల్‌కు 5 సంవత్సరాల 10 నెలల సాధారణ జైలు శిక్ష విధించింది.యూఏపీఏ సెక్షన్ 18, అధికార రహస్యాల చట్టంలోని సెక్షన్ 3 కింద కోర్టు వీరిని దోషులుగా తేల్చింది. దీంతో పాటు ఇద్దరికీ చెరో రూ. 5,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఏడాది జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది.

# కార్యకర్తే అధినేత... అధికారంలో ఉన్నాం అని నిర్లక్ష్యం వద్దు

- మొదటి పేజి తరువాయి

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులన్నింటినీ సమీక్షించి, వారికి చట్టపరంగా న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

**సమన్వయంతో ముందుకు సాగాలి**

రాష్ట్రంలోని అన్ని జోన్ల కోఆర్డినేటర్లు తమ పరిధిలోని ఇంఛార్జ్ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని లోకేశ్ సూచించారు. ముఖ్యంగా జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో టీడీపీ ఇంఛార్జ్‌లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. జోనల్ కోఆర్డినేటర్లు ప్రతి నియోజకవర్గంలో పర్యటించి, పార్టీ వ్యవహారాలపై సమీక్షలు జరపాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు మధ్య సత్సంబంధాలు పెంచే బాధ్యత కోఆర్డినేటర్లదేనని స్పష్టం చేశారు. క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి కార్యకర్తలు, కుటుంబ సాధికార సారథులతో సమావేశాలు నిర్వహించి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలన్నారు.

ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు పింఛన్ల పంపిణీ, గ్రీవెన్స్, క్యాడర్ మీటింగ్స్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలని జోనల్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమాలపై వారు సమర్పించే నివేదికలను పార్టీ అధిష్ఠానం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని తెలిపారు. పార్టీ ప్రమాద బీమాకు సంబంధించిన చెక్కులను కూడా సకాలంలో బాధిత కుటుంబాలకు అందజేయాలని ఆదేశించారు. ప్రతీ నాయకుడు పార్టీ నిర్దేశించిన మార్గంలోనే నడవాలని, సమష్టి కృషితో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర యాదవ్, దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై బెట్టింగ్

- మొదటి పేజి తరువాయి

పార్టీల మధ్య హోరాహోరీ పోరు కనిపించింది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగ్‌లు జరిగినట్లు సమాచారం. దాదాపు 500 కోట్ల రూపాయల వరకు బెట్టింగ్‌లు జరిగాయని తెలుస్తోంది. గెలుపుతో పాటు మెజార్టీపై కూడా బెట్టింగ్‌లు వేసినట్లు చెబుతున్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలపై కూడా పెద్ద ఎత్తున బెట్టింగ్ కాశారని సమాచారం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఆయా పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే అవకాశాలు ఉన్నాయని ఎగ్జిట్ పోల్ సర్వేలు తెలుపుతున్నాయి.

# నేను మాటిస్తున్నా.. ఢిల్లీ పేలుళ్లకు కారణమైన ఏ ఒక్కరినీ వదలిపెట్టం

- మొదటి పేజి తరువాయి

ఈ విషాదానికి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని వార్నింగ్ ఇచ్చారు.ఢిల్లీ పేలుడు బాధితులకు సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కూడా నివాళులర్పించింది. సుప్రీంకోర్టు చట్ట నియమాలను కాపాడటానికి కట్టుబడి ఉందని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో సుప్రీంకోర్టు దేశ పౌరులకు అండగా నిలుస్తుందని అన్నారు.

# బీహార్‌లో మళ్లీ ఎన్డీయే ప్రభంజనం... ముక్తకంఠంతో చెబుతున్న ఎగ్జిట్ పోల్స్!

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే మరోసారి ఘన విజయం సాధించబోతోందని ఎగ్జిట్ పోల్స్ ముక్తకంఠంతో చెబుతున్నాయి. మంగళవారం రెండో విడత పోలింగ్ ముగిసిన వెంటనే వెలువడిన దాదాపు అన్ని సర్వేలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకే అధికారాన్ని కట్టబెట్టాయి. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి అయిన మహాగట్బంధన్ కూటమికి తీవ్ర నిరాశ తప్పదని అంచనా వేశాయి.వివిధ జాతీయ సర్వే సంస్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, ఎన్డీయేకు 130 నుంచి 167 సీట్ల వరకు దక్కే అవకాశం ఉంది. మరోవైపు, మహాగట్బంధన్ కూటమి 70 నుంచి 108 స్థానాల మధ్య పరిమితం కావొచ్చని తెలుస్తోంది. బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 122 సీట్ల మేజిక్ ఫిగర్ అవసరం కాగా, ఎన్డీయే సునాయాసంగా ఆ మార్కును దాటుతుందని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.ఈ ఎన్నికల్లో ప్రభావం చూపుతారని భావించిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ ఏమాత్రం సత్తా చాటలేకపోయిందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చాలా సర్వేలు ఆయన పార్టీకి 0 నుంచి 5 సీట్ల లోపే వస్తాయని పేర్కొన్నాయి. దీంతో, బీహార్ రాజకీయాలపై 'పీకే ఫ్యాక్టర్' పనిచేయలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

మ్యాట్రిజ్ ఎగ్జిట్ పోల్ ప్రకారం, మిథిలాంచల్, భాగల్‌పూర్ వంటి ప్రాంతాల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, 65 శాతం మంది మహిళా ఓటర్లు ఎన్డీయేకు మద్దతుగా నిలిచినట్లు ఈ సర్వే వెల్లడించింది. అలాగే, 51 శాతం ఓబీసీలు, 49 శాతం ఎస్సీ ఓటర్లు కూడా ఎన్డీయే వైపే మొగ్గు చూపినట్లు పేర్కొంది.మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఈ విధంగా ఉన్నప్పటికీ, పూర్తి ఫలితాలు తెలియాలంటే ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడాల్సిందే.

బీహార్ లో మొత్తం 243 స్థానాలకు గాను... నవంబరు 6న జరిగిన తొలి విడతలో 121 స్థానాలకు పోలింగ్ జరిగింది. నేడు (నవంబరు 11) రెండో విడతలో మిగిలిన 122 స్థానాలకు పోలింగ్ చేపట్టారు. పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియగానే, ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. రెండు విడతల పోలింగ్ పూర్తయ్యాక ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఏ పార్టీ పరిస్థితి ఎలా ఉందో చూస్తే...

# అమరావతి విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్... ఏపీ సమస్యలు వివరించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు దాదాపు గంటపాటు సమావేశమయ్యారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ సమస్యలు, రైతుల సంక్షేమానికి అవసరమైన కేంద్ర ప్రభుత్వ సహకారంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన 'మొంథా' తుపాను వల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తుపాను కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ కింద సాగు చేసే రైతుల సంక్షేమానికి కేంద్రం నుంచి ప్రత్యేక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలను సీఎం కేంద్ర మంత్రి ముందుంచారు. పీఎం-ఆర్కేవీవై-పీడీఎంసీ (ప్రధానమంత్రి కృషి వికాస్ యోజన - పర్ డ్రాప్ మోర్ క్రాప్) పథకం కింద రాష్ట్రానికి అదనపు నిధులు కేటాయించాలని కోరారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు కలిపి రూ. 695 కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.అదేవిధంగా, మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద తోతాపూరి మామిడి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను చంద్రబాబు వివరించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా రూ. 100 కోట్లను వెంటనే విడుదల చేయాలని శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. రాష్ట్ర రైతాంగ సమస్యలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.ఈ సమావేశంలో కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు.

# ఓ మై గాడ్... నాకు నిజంగా ఆశ్చర్యం వేస్తోంది

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, ఆయన పూర్తిగా చంద్రబాబు చేతిలో రాజకీయ కీలుబొమ్మగా మారారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేవలం చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను అనుసరిస్తూ, ఆయన రాజకీయ ప్రయోజనాల కోసమే పవన్ పనిచేస్తున్నారని అంబటి ధ్వజమెత్తారు."ఓ మై గాడ్... నిజంగా నాకు ఆశ్చర్యం వేస్తోంది. సనాతన ధర్మ యోధుడినని చెప్పుకునే పవన్ కల్యాణ్ గారు ఎట్టకేలకు తన సుదీర్ఘ నిద్ర నుంచి బయటకు వచ్చారు. కానీ ఆయన వచ్చింది న్యాయం కోసమో, ధర్మం కోసమో కాదు. కేవలం చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాల కోసం వాయించే ప్రచార డప్పుకు అనుగుణంగా డ్యాన్స్ చేయడానికి మాత్రమే! ఇది చూస్తుంటే నాకు నవ్వొస్తోంది. నేను సూటిగా అడుగుతున్నాను. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయినప్పుడు ఈ ధర్మ పరిరక్షకుడు ఎక్కడికి వెళ్లారు? సింహాచలంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయినప్పుడు ఈయన దైవాగ్రహం ఏమైంది? కాశీబుగ్గలో తొమ్మిది మంది అమాయకులు మరణించినప్పుడు ఈ మహాయోధుడు ఎందుకు కనిపించలేదు? ఒక్కటంటే ఒక్క సంఘటన జరిగిన చోటుకు ఆయన వెళ్లలేదు. ఒక్క మాట మాట్లాడలేదు. కనీసం ప్రగాఢ సానుభూతి కూడా ప్రకటించలేదు. ఒక ప్రజా నాయకుడి నుంచి కనీసం ఆశించే మానవత్వం కూడా చూపించకుండా, బాధిత కుటుంబాలను కలవకుండా ఏం సాధించారు?ఇక అసలు విషయానికి వద్దాం. విశాఖపట్నంలో టీడీపీ నేత సుబ్రహ్మణ్య గుప్తాకు చెందిన కోల్డ్ స్టోరేజ్‌లో 1,89,000 కిలోల గోమాంసం పట్టుబడినప్పుడు, సనాతన ధర్మాన్ని కాపాడతానని చెప్పే పవన్ కల్యాణ్ గారు మళ్ళీ మాయమైపోయారు. ఆ ఘటనపై ఆయనలో ఎలాంటి ఆగ్రహం లేదు, కనీసం

ఖండన లేదు. కేవలం నిశ్శబ్దం, కపటత్వం మాత్రమే కనిపించాయి.కానీ ఈ రోజు, సరిగ్గా నవంబర్ 12న వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ తలపెట్టిన ర్యాలీలకు ముందు, పవన్ గారు అకస్మాత్తుగా మేల్కొన్నారు. వెంటనే 'ఎక్స్' లోకి వచ్చి చంద్రబాబు అందించిన పాత చింతకాయ పచ్చడి లాంటి స్క్రిప్ట్‌ను వల్లించడం మొదలుపెట్టారు. పవన్ గారూ, దీన్ని ధర్మం అనరు. ఇది నిస్సిగ్గుగా చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా మారి చేస్తున్న రాజకీయ నాటకం. ఇది మీ నిబద్ధతను, మీ సిద్ధాంతాలను మీరే అపహాస్యం చేసుకోవడం కాదా? జనం అన్నీ గమనిస్తున్నారన్న విషయం మీకు గుర్తుందా?" అంటూ అంబటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

- మొదటి పేజి తరువాయి

పర్యటన నిమిత్తం భూటాన్‌లో ఉన్న ప్రధాని మోదీ... థింపూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ పేలుళ్ల వెనుక ఉన్న కుట్రను మన దర్యాప్తు సంస్థలు ఛేదిస్తాయి. సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు నిలబెడతాం" అని మోదీ స్పష్టం చేశారు.ఢిల్లీ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చానని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "నిన్న సాయంత్రం జరిగిన ఈ భయానక ఘటన అందరినీ విషాదంలోకి నెట్టింది. బాధిత కుటుంబాల దుఃఖాన్ని నేను అర్థం చేసుకోగలను. ఈ కష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న అన్ని ఏజెన్సీలతో తాను రాత్రంతా టచ్‌లోనే ఉన్నానని ప్రధాని వెల్లడించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్... ఆరుగురు మావోయిస్టుల మృతి

- మొదటి పేజి తరువాయి

ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఆపరేషన్ మావోయిస్టుల కార్యకలాపాలను అణచివేయడంలో కీలక ముందడుగు అని పోలీసు అధికారులు వెల్లడించారు.పక్కా నిఘా సమాచారంతో ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. బీజాపూర్, దంతెవాడ జిల్లాల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా అడవుల్లోకి వెళ్లాయి. ఉదయం 10 గంటల సమయంలో భద్రతా బలగాలను గమనించిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించగా, బలగాలు దీటుగా ఎదురుకాల్పులు జరిపాయి. సాయంత్రం వరకు కాల్పులు అడపాదడపా కొనసాగాయి.ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు. ఘటనా స్థలం నుంచి ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్ గన్స్, .303 రైఫిల్స్‌తో పాటు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. మావోయిస్టుల యూనిఫాంలు, కమ్యూనికేషన్ పరికరాలు, విప్లవ సాహిత్యం పుస్తకాలు కూడా లభించాయని తెలిపారు.ఈ ఆపరేషన్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్పందించారు. "ప్రస్తుతం మావోయిస్టు సంస్థ నాయకత్వం, దిశానిర్దేశం లేకుండా నైతికంగా దెబ్బతింది. కేవలం అబూజ్‌మడ్ అడవుల్లోని కొన్ని ప్రాంతాలకే వారి ఉనికి పరిమితమైంది. నిఘా ఆధారిత ఆపరేషన్ల విజయానికి ఇది నిదర్శనం" అని ఆయన వ్యాఖ్యానించారు. తప్పించుకున్న మావోయిస్టులు పొరుగు జిల్లాల్లోకి ప్రవేశించకుండా అదనపు బలగాలను మోహరించి, అడవులను జల్లెడ పడుతున్నామని ఆయన తెలిపారు.

# తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు... హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు."సనాతనుల మనోభావాలను, ఆచారాలను ఎగతాళి చేసినప్పుడు లేదా కించపరిచినప్పుడు అది కేవలం బాధ కలిగించడమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలి. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మన సనాతన ధర్మం అత్యంత పురాతనమైన, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికత అని పేర్కొన్న పవన్, భాగస్వాములందరి ఏకాభిప్రాయంతో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను స్థాపించడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు.అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. "పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి" అంటూ ట్వీట్ చేశారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా

**నివాళులర్పించిన మంత్రి నారాయణ**



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 11:** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం కాకినాడ యాంకరేజ్ పోర్ట్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. పి. నారాయణ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు, ముస్లిం మరియు క్రైస్తవ మత పెద్దలు, మైనారిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ, కలెక్టర్ షణ్మోహన్ తదితరులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా అబుల్ కలాం ఆజాద్ 138 వ జన్మ దినం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11**
అబుల్ కలాం ఆజాద్ 138 వ జన్మ దినం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన హాలులో జాతీయ విద్యా దినోత్సవం మైనారిటీ , సంక్షేమ దినోత్సవం జిల్లా కీర్తి చేకూరి ఘనముగా నిర్వహించారు, ముఖ్య అతిధిగా గ్రామీణ యమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి హాజరయారు

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ మేఘ స్వరూప్ జిల్లా రెవెన్యూ అధికారి సీతా రామ్ మూర్తి జిల్లా విద్యాధికారి వాసుదేవరావు పాల్గొనగా ఉర్దూ ఉపాధ్యాయులు బాల గాయత్రీ దేవి, బీబీ జోహెరా ,సయ్యద్ బీబీలను ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ లూగా, వి.సి జాకబ్ ఆర్. సుశాంతి ఉత్తమ ఉపాధ్యాయులు గా సన్మానించారు. ఉర్దూ ఉత్తమ విద్యార్థులు షేక్ ఆసియా, షేక్ అఫ్రీన్, సయ్యద్ అఫ్రీన్, కె.వరుణ్, పి.నెస్సీ, పి.జెస్సీ లకు అవార్డులు బహుకరించారు . రాయల్ మసీదు ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం, చాన్ బాషా రఫీక్ రాజా ,అస్లాం, మహబూబ్ ఖాన్ , అహ్మదున్నీసా, బషీర్, ఫయాజ్, గాలిబ్ ఇమ్రాన్, జనసేన బషీర్, అబ్దుల్ రెహమాన్ ఖాన్, ఖాన్ బాబు, జీలానీ, షేక్ బాజీ, తడితరులు పాల్గొన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ దర్శకులు అఫ్సారీ, ముంతాజ్ బేగం, నూర్బాషా కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాషా లను మైనార్టీ శాఖ జిల్లా అధికారి సునీల్ కుమార్ అధ్వర్యంలో వక్ఫ్ ఇన్స్పెక్టర్ షఫీ, శ్రీనివాస రావు , ఉర్దూ అకాడమి అధ్యాపకులు జైనులాబుద్దీన్, శ్రీమతి నస్రీన్ ఫాతిమా, అలియాబేగం, లైబ్రేరియన్ సయ్యద్ బాజీ, వక్ఫ్ రసూల్జాని నిర్వహించారు. కరీం వందన సమర్పణ చేసారు.

## టీడీపీ చాగల్లు మండల కమిటీలు ప్రమాణ స్వీకార మహోత్సవం





**చాగల్లు, పెన్ పవర్, నవంబర్ 11:**మండలంలోని నెలటూరు గ్రామంలోని సీతారామ కళ్యాణ మండపంలో టీడీపీ చాగల్లు మండల కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జీల ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి, నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నూతన ఇంచార్జిలతో ప్రమాణ స్వీకారం చేయించి, వారికి పార్టీ పట్ల విశ్వాసం, ప్రజల పట్ల నిబద్ధత, సేవా భావం కలిగిన నిజమైన కార్యకర్తలుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల మనసుల్లో నిలిచిన పార్టీ అని, మనమందరం ఒకే కుటుంబం అని, పార్టీని స్థాపించిన మహానేత అన్న ఎన్టీఆర్ స్ఫూర్తి ప్రతి కార్యకర్తలో ప్రజాసేవ పట్ల అంకితభావాన్ని రగిలిస్తోందని అన్నారు. ఆయన చూపిన ప్రజాహిత దిశ, విలువలు మన పార్టీ ఆత్మగా నిలిచాయని తెలిపారు. అదే విధంగా మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిస్వార్థ, నిబద్ధత ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు స్ఫూర్తిదాయక మార్గదర్శకాలని సూచించారు. ఈ విలువలే మన పార్టీ బలమని, ప్రతి బూత్ స్థాయిలో మన పసుపు జెండా ఎగురవేయడం మన కర్తవ్యం అన్నారు. ఇంచార్జీలుగా నియమితులైన అందరికి ఇది కేవలం బాధ్యత మాత్రమే కాదు, ఇది ఒక గౌరవం, నిబద్ధత, ప్రజా వ్రతం అన్నారు. మీరు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ బలం, ప్రజల విశ్వాసం, నాయకుల ఆశలు మోసుకెళ్తున్న సైనికులని, ప్రజలతో మీరు నిర్మించే బంధమే పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని చెప్పారు. అందువల్ల ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉండి, వారి సమస్యలు విని, వారి ఆశలు అర్థం చేసుకోండని పేర్కొన్నారు. వాటి పరిష్కారం కోసం కృషి చేసి, ప్రతి బూత్ ఒక కోటలా, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా, ప్రతి గ్రామం ఒక టీడీపీ బలంగా మారాలని ఆకాంక్షించారు. బూత్ స్థాయిలో క్రమపద్ధతిగా పని చేస్తే తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. సేవ, సమర్పణ, సత్యం, శ్రమ ఇవే మన పార్టీ విజయ రహస్యమన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నినాదాలతో సభ మార్మోగించారు. పార్టీ కోసం, ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ అంటూ గళమెత్తారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, నియోజకవర్గ అబ్జర్వర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





**ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్**

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 11:** జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని, గాయపడిన వారి, మృతుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టిందని అయినప్పటికీ ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ సూచించారు. వార్షిక తనిఖీల్లో మంగళవారం ఆయన జగ్గంపేట పోలీసు సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా కాట్రావులపల్లి టీడీపీ నేత ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సాయంతో నిర్మించిన పోలీసు సంక్షేమ భవనాన్ని ఐజీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్కిల్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రాత్రి సమయంలో ప్రత్యేకంగా ఎస్ఐ, సిబ్బందితో ఒక టీమ్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిద్రమత్తులో ఉన్న డ్రైవర్లకు ముఖం కడిగి పంపించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పరిశీలిస్తారన్నారు. నో పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలు నిలుపుదల చేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి రవాణా అడ్డుకునేందుకు ప్రత్యేక నిఘా పెట్టామని దీనిపై సాఫ్ట్వేర్ రూపొందించామని దీంతో గంజాయి నింధితులు తమ నిఘా నుంచి తప్పించుకోలేరన్నారు. గంజాయి నివారణపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్ డి పీఎస్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని కొంత మంది నేరస్తులు దొరికినా ఆకేసులో మరికొంత మంది పరారీలో ఉండడం వల్ల కేసులు సంవత్సరాలు పాటు అలా పెండింగ్ లో ఉండకుండా గుర్తించబడిన ముద్దాయిలపై చార్జిషీట్లు వేస్తున్నామన్నారు. ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ పై గట్టి నిఘా పెట్టామన్నారు. ప్రతీ కేసులో నేరస్థుల స్థాయిని దృష్టిలో పెట్టుకుని ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని ఐజీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టిరఘునాధరావు, కిర్లంపూడి ఎస్ఐఐ జి.సతీష్, సిబ్బంది ఉన్నారు.

## ప్రత్తిపాడు ఏపీఎస్టీజిఓ అసోసియేషన్ యూనిట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి ....**

**జిల్లా అధ్యక్షులు జి.రామమోహన్‌రావు**

**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 11:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రెజరీ అండ్ సబ్ ట్రెజరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీజిఓ) ప్రత్తిపాడు తాలూకా యూనిట్ ఎన్నికల ప్రక్రియను జిల్లా కమిటీ ప్రకటించింది. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా చేపట్టేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా అధ్యక్షులు జి.రామమోహన్‌రావు తెలిపారు. ఈ ఎన్నికల బాధ్యతలను తుని యూనిట్ అధ్యక్షుడు టి.వి.వి. సత్యనారాయణకు ఎన్నికల అధికారిగా, తుని యూనిట్ కార్యదర్శి బి.క్రాంతి కుమార్‌కు అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా, అలాగే జిల్లా వైస్‌ప్రెసిడెంట్ కుడిపూడి ఎన్.వి.ప్రసాద్‌కు ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా జిల్లా కమిటీ నియమించింది. ప్రత్తిపాడు యూనిట్‌కు చెందిన ఎన్.జి.జి.ఓ అసోసియేషన్ సభ్యులు మాత్రమే ఓటర్లుగా అర్హులని పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు తేదీ నవంబర్ 15న మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు, ఎన్నికల తేది నవంబర్ 28న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత యూనిట్ కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో కొత్త కమిటీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని, పూర్తి వివరాలను ప్రత్తిపాడు ఉప ఖజానా కార్యాలయం నోటీసు బోర్డు వద్ద ప్రదర్శించినట్లు ఎన్నికల అధికారి టి.వి.వి. సత్యనారాయణ వెల్లడించారు. సభ్యులందరూ నిర్ణీత తేదీల్లో నామినేషన్లు దాఖలు చేసి సంఘ బలోపేతానికి సహకరించాలని ఆయన కోరారు.

## జిల్లాలో పరిశ్రమల అభివృద్ధే లక్ష్యం - మంత్రి నారాయణ

**కాకినాడలో పలు పరిశ్రమలకు శంకుస్థాపన**

**రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం**





**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 11:**
రాష్ట్ర పరిశ్రమల రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా ఇంచార్జి మంత్రి నారాయణ తెలిపారు. కాకినాడ జిల్లాలో పలు పరిశ్రమల ఏర్పాటుకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. కాకినాడ పోర్టులో మ్యాట్ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ పనులు, పెద్దాపురంలో సంతోషిమాత కారుగేటర్స్ పరిశ్రమ, తునిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మంత్రి నారాయణ శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ు "గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఇక్కడి పారిశ్రామికవేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారు. పెట్టుబడి దారులు ముందుగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా ఉందా? అని చూసుకుంటారు," అని అన్నారు. అతను కొనసాగిస్తూ "గత ప్రభుత్వ కాలంలో జరిగిన అరాచక పాలన కారణంగా విదేశీ పెట్టుబడిదారులు వెనుకంజ వేశారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్వయంగా విదేశాలకు వెళ్లి పెట్టుబడి దారులను ఆహ్వానిస్తున్నారు. 10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల మందికి ఉపాధి కల్పనకు చర్యలు జరుగుతున్నాయి," అని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు కీలకమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. "ఇకపై ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అన్ని జిల్లాల సమాన అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకెళు_న్నాం. పరిశ్రమలకు అనుకూలంగా సబ్సిడీలు, పాలసీలు అందిస్తున్నాం," అని తెలిపారు. చివరిగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ు "కాకినాడ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్నాయి. కాకినాడ పోర్టు అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు.

# అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలకు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ద్వారాఉచితంగా పరీక్షలు..

**అడ్డతీగల,పెన్ పవర్,నవంబర్ 11 :** గర్భిణీ స్త్రీలకు ప్రస్తుత సంరక్షణను అందించేందుకు ఈ కార్యక్రమం ప్రతినెల తొమ్మిదవ తేదీనా మరియు పదో తేదీనా జరుగుతుందిఅని డాక్టర్ సతీష్ అన్నారు ,గర్భిణి స్త్రీలు అందరికీ సేవలు ఉచితంగా అందుబాటులో మనకు దగ్గర లొ గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్నయి అని డాక్టర్ సతీష్ అన్నారు.అలాగే ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ, తగిన సౌకర్యాలు, సమగ్రమైన ఉచిత ప్రసవానికి ముందు సంరక్షణను అందించడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని ప్రధానమంత్రి జూలై 31 2016న జరిగిన మాన్కి బాత్ ఎపిసోడ్ లో భాగంగా ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ ను మన దేశానికి పరిచయం చేశారు అని డాక్టర్ సతీష్ తెలిపారు . అలాగే హాస్పిటల్ కౌన్సిలర్ నారే.వాసు మాట్లాడుతూఇది ఆరోగ్య కేంద్రాలలో గర్భం దాల్చిన రెండవ మూడవ త్రైమాసికంలో మహిళలకు పీ.ఎం.ఎస్.ఎం.ఏ కనీస ప్రస్తుత సంరక్షణ స ఇస్తుంది, అలాగే గర్భిణీ స్త్రీలకు పోషకాహారం తీసుకొని గర్భిణీ సమయంలో అధిక రక్తం పోకుండా,పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణీలకు ఏ ఆహారం తీసుకుంటే రక్తం అధికంగా ఉంటుందో హాస్పిటల్ కౌన్సిలర్ వివరించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రసన్న దేవి మాట్లాడుతూ ప్రసవానంతర కాలంలో సంరక్షణను అందించి తీవ్రమైన రక్తహీనత, గర్భధారణ వల్ల కలిగే రక్తపోటువంటిఅధికప్రమాదకరకాలను సకాలంలో గుర్తించి చక్కగా వైద్యం అందించే విధంగా మరణాలను తగ్గించేందుకు దోహదపడుతుందని డాక్టర్ ప్రసన్న దేవి తెలిపారు.



ఈ కార్యక్రమం లొ చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన 72 మంది గర్భిణీలకు రక్తహీనతను గుర్తించి వారికి పరీక్షలు చేసి అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇప్పించడం జరిగింది అని డాక్టర్ ప్రసన్న దేవి అన్నారు.ఈ కార్యక్రమంలొ హెడ్ సిస్టర్ నాగమణి, సునీత,ఊహ, దేవుడు, విజయ ఆసుపత్రిసిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 11 :** కూటమి ప్రభుత్వం రైతుల పట్ల నిబద్ధతో ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి సొసైటీ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు ఇవ్వవలసిన 16 700 కోట్లు బకాయిలను ఈ ప్రభుత్వం తీర్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రెండు గంటల్లో రైతులు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలోని 36 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుఫాను వలన దెబ్బతిన్న పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. కనుక కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, బిజెపి జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాదు, ఏడీఏ పీజే బుజ్జి బాబు, జీలుగుమిల్లి సొసైటీ చైర్పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు, సర్పంచి సిరి జగదాంబ, ఏవోలు గంగాధర, పోసి రావు, ఏ ఈ ఓ పసుపులేటి బాలాజీ, ఎంపీటీసీ నాలి శ్రీను, కూటమి నాయకులు పద్దం వెంకటకృష్ణ, వి ధనుంజయ, రాయి సుబ్బారావు, రైతులు, ప్రకృతి వ్యవసాయ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గౌరీ గవర సేవా సంఘం అధ్యక్షుడు గా తనకాల వెంకటరమణ నియామకం..

- రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి చిరు సత్కారం..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 11:**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ గవర సేవ సంఘ అధ్యక్షులు తనకాల వెంకట రమణ నియామకం.ఈ సందర్భంగా రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మంగళవారం ఉదయం బూరుగుపూడి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో చిరు సత్కారం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే కేశవరావు, గంగిశెట్టి చంటిబాబు, నిలపాల అరవ రాజు, దూది కాంతారావు పాల్గొన్నారు.

# దేవీపట్నం మండలం లో పదోతరగతి పరీక్ష కేంద్రాల తనిఖీలు...

- జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆర్.శశికుమార్ పర్యటన..
- సదుపాయాలపై సమగ్ర పరిశీలన...
- ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్షా సమావేశం..
- నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా సూచనలు...





**దేవీపట్నం,పెన్ పవర్,నవంబరు11:**దేవీపట్నం మండలంలోని పదోతరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా అసిస్టెంట్ కమిషనర్ (పరీక్షలు) ఆర్.శశికుమార్ సోమవారం పర్యటించారు. దామనపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల,ఇందుకూరుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు.ప్రహరీగోడ,లైట్లు,ఫ్యాన్లు, బెంచీలు,మరుగుదొడ్లు, త్రాగునీటి వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించి సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు.సి-డి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.విద్యార్థుల కోసం ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ %××% బాలు దొర,శారపు చిన్నిబాబు దొర,టీ.వరలక్ష్మి,వార్డెన్ చి.బేబీ రోహిణి,కె.చిన్నమ్ములు, బి.దేవుడు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు ఇళ్ల గృహప్రవేశాలకి సిద్ధం

**జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11:**రాష్ట్రవ్యాప్తంగా బుధవారం రోజున మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశాలు జరగనున్నాయనీ, ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునీ గృహప్రవేశాలకి సిద్ధంగా ఉన్నట్లు జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి మంగళవారం తెలియ చేశారు. జిల్లా స్థాయిలో అన్ని నియోజక వర్గాల పరిధిలో స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో గృహ ప్రవేశ కార్యక్రమాలు వేడుకగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికా రులు హాజరు కానున్నారనీ ఆమె తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్. బుజ్జి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా రాయచోటి లో మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశాలు కార్యక్రమంలో పాల్గొనన్నట్లు తెలిపారు. గత 15 నెలలు గడిచిన కాలంలో తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా పీఎంఏవై %-% బీఎల్‌సీ పథకం కింద 7,200 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ పథకం కింద 1,573 ఇళ్లు, మొత్తం 8,773 ఇళ్లు గృహప్రవేశాలకు సిద్ధమయ్యాయన్నారు.

అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా పీఎంఏవై-బీఎల్‌సీ పీఎంఏవై గ్రామీణ పథకం కింద పూర్తి చేసిన గృహాలు

అనపర్తి పరిధిలో పీఎంఏవై-బీఎల్‌సీ పథకం కింద 631 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ పథకం కింద 145 ఇళ్లు

రాజమహేంద్రవరం గ్రామీణ 339 పీఎంఏవై-బీఎల్‌సీ, 36 పీఎంఏవై గ్రామీణ పథకాల కింద, రాజానగరం మొత్తం 395 పీఎంఏవై- బీఎల్‌సీ, 236 పీఎంఏవై గ్రామీణ ఇళ్లు

రాజమహేంద్రవరం అర్బన్ లో 3761 పీఎంఏవై-బీఎల్‌సీ పథకం కింద

జగ్గంపేట నియోజకవర్గంలోనీ గోకవరం మండలం 168 ఇళ్ళు 43 బీఎల్‌సీ, 125 గ్రామీణ పథకాల కింద ,కొవ్వూరు మొత్తం 1,119 ఇళ్లు, 973 బీఎల్‌సీ, గ్రామీణ పథకాల కింద146 నిడదవోలు లో 702 బీఎల్‌సీ, గ్రామీణ పథకాల కింద 145 గ్రామీణ పథకాల కింద, గోపాలపురం లో 1,020 బీఎల్‌సీ, గ్రామీణ పథకాల కింద 740 ఇళ్ళు గృహప్రవేశాలకి సిద్ధంఉన్నట్లు జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి తెలిపారు.

# అగ్ని బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ఆయుర్వేద వైద్యులు.జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్.




**ఎటపాక,పెన్ పవర్,నవంబర్ 11 :** అగ్ని ప్రమాదానికి గురై కాలి బుగ్గి అయిన రెండు గిరిజన కుటుంబాల నివాసాలు నిలువ నీడ లేకుండా పోయాయి. సోమవారం అర్ధరాత్రి ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో ప్రమాదవశాత్తు తెల్లం సత్తిరాజు. తెల్లం శ్రీను అనబడే ఇద్దరు గిరిజనుల ఇల్లు అగ్నిప్రమాదానికి గురై కాలి బూడిదైనాయి. ఈ హఠాత్పరిణామానికి కుటుంబ సభ్యులు తే రుకునే లోగానే కళ్ళ ముందే సర్వం బూడిదపాలైంది. కట్టుబట్టలతో రోడ్డుపై పడిన రెండు కుటుంబాల పరిస్థితిని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ దృష్టికి గ్రామస్థులు తీసుకురాగా మంగళవారం ఆయన స్వయంగా నల్లకుంట గ్రామాన్ని సందర్శించి రెండు కుటుంబాలను ఓదార్చినారు. ఏమి అధైర్య పడవద్దు అని మీకు అండగా నేను ఉన్నానని ఇంటి నిర్మాణానికి కావలసిన ఇంటి నిర్మాణానికి కావలసిన ఇనుప పైపులు సిమెంటు రేకులను త్వరలో అందజేస్తానని తెలిపినారు. అనంతరం దుస్తులు కొనేందుకుగాను బాధిత కుటుంబానికి 5000 రూపాయలను ఆయన ట్రస్ట్ ద్వారా అందజేసినారు. నీడనిచ్చి ఆర్థికంగా తోడైన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సహాయానికి గ్రామ పెద్దలు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాల్మన్ రాజు సాల్మన్ రాజు, ఎస్ కే రియాజ్, వినోద్ ,నటరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగలమండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో కుమార్...




**అడ్డతీగల,పెన్ పవర్, నవంబర్ 11:** మంగళవారంఅడ్డతీగల మండలం లోఉపాధి హామీ పథకం లో అమలవుతున్న పనులను తిమ్మాపురం,బొడ్లంక గ్రామ పంచాయతీ ల లో పనులను అడ్డతీగల ఎంపీడీవో కుమార్ పరిశీలించారు. ఉపాధి శ్రామికులను కొలతలు అడిగితెలుసుకుని,రోజుకు సరాసరి వేతనం రోజుకు ఎంత వేతనం పడుతుంది అనీ ఎంపీడీవో కుమార్ అడిగితెలుసుకున్నారు. ఉపాధి శ్రామిక వేతనాలు ఆలస్యం అవుతున్నాయి అని తొందరగా ఇప్పించమని శ్రామికులుఅడగడం జరిగింది,ఇకనుంచి ఆలస్యం కాకుండా పై అధికారులకు తెలియజేసి, ప్రతి శ్రామికుడికి తొందరగా వేతనం పడేటట్లు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు .ప్రతీ శ్రామికుడు ఈశ్రం ద్వారా ఇన్సూరెన్స్చేయించుకోవాలని ఎంపీడీవో కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏ. పీ.ఓ. బి.చిరంజీవి రావు , టి ఏ లు, ఎఫ్.ఏలు పాల్గొన్నారు.

# రాజమండ్రి రూరల్ వైసీపీ యువజన- విభాగం నూతన కమిటీ



**రాజమహేంద్రవరం,పెన్ పవర్, నవంబర్ 11** రాజమహేంద్రవరం రూరల్ వైసీపీ యువజన విభాగం మండల కమిటీ నూతనంగా ఏర్పాటు అయింది . మంగళవారం మండల కమిటీ సభ్యులు తూర్పు గోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్షులు గా కోల్లి వెంకట రత్నం, కాతేరు ,ఉపాధ్యక్షులు గా అప్ప రాజీవ్ కుమర్ ,బొమ్మూరు, గొర్రెల రమణ ,శాటి లైట్ సిటీ ,ప్రధాన కార్యదర్శి గా తోడేటీ రాహుల్, బోమ్మూరు, ప్రధాన కార్యదర్శి ,దాసరి ధర్మ, దవలేశ్వరం సెక్రటరీలు షేక్నన్ను,కొంతమూరు, కుడిపూడి సతీష్,శాటి లైట్ సిటీ తదితరులు పాల్గొన్నారు.

# నేడే టీడీపీ కోరుకొండ మండల అధ్యక్షునిగా దూది కాంతారావు ప్రమాణ స్వీకారం..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 11:** రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా గాదరాడ గ్రామానికి చెందిన దూది కాంతారావు బుధవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు పార్టీ అధిష్టానం తెలిపరిచారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అయినటువంటి దూదు కాంతారావు ఆయన గాదరాడ గ్రామ సర్పంచిగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తారని అధిష్టానం భావించి ఆయనను ఎన్నుకున్నారు. దూది కాంతారావుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాలు పరిశీలన






**గంగవరం ,పెన్ పవర్ ,నవంబర్ 11** :రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు అత్యంత పకడ్బందీగా, పరీక్షలు వ్రాయబోయే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందీ లేని విధంగా పరిక్షా కేంద్రాలను సిద్ధం చేయాలని అసిస్టెంట్ కమిషనర్ స్కూల్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ శశి కుమార్ ఆదేశించారు . మంగళవారం గంగవరం మండలం నందలి 10 వ తరగతి పరీక్షా కేంద్రాలు గల విరిసిన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల ఆశ్రమ భాలికోన్నత పాఠశాల లను ఆయన పరిశీలించారు.పరీక్షా కేంద్రాల లోకాంపౌండ్ వాల్, బెంచీలు, ఫర్నిచర్, లైట్ లు, ఫ్యాన్లు, టాయిలెట్స్, తాగునీటి సౌకర్యాలు, తదితర అన్ని సదుపాయాలు క్షుణ్ణంగా పరిశీలించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. ఎకడమిక్ స్టాండర్డ్ కోసం, మరియు సి,డి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, 10వ తరగతి సిలబస్ అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. 100% ఉత్తీర్ణత సాధించాలని ఇప్పటి నుంచే పక్కా ప్రణాళిక సిద్ధం చేసి ఉత్తీర్ణ సాధించే దిశగా విద్యార్థులనుసిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఎంఈఓ టి. మల్లేశ్వరరావు గారు,శారపు చిన్నిబాబు దొర, ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి , శ్రీరాములు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 11:** జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే ఆయన్ను తుమ్మలపల్లి రమేష్ పవన్ స్ఫూర్తిగా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందెశ్రీ కి నివాళులు అర్పించిన శ్రీ విజేత చిన్నారులు



**తాళ్లపూడి, పెన్ పవర్, నవంబర్ 11:**కవి, రచయిత, వాగ్గేయకారుడు అందెశ్రీ మృతికి సంతాపం ప్రకటిస్తూ శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ విజేత చిన్నారులు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ కె కరుణ మాట్లాడుతూ ప్రజా కవిగా ప్రకృతి కవి గా అందెశ్రీ ప్రసిద్ధి చెందారని, తెలంగాణ రాష్ట్ర గీతంగా అందెశ్రీ రచించిన జయ జయహె తెలంగాణ గీతం ఎంపిక కావడం గర్వించదగిన విషయం అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడపల్లి మాజీ చైర్మన్ రమేష్ రాజుకు ఎమ్మెల్యే సత్యానందరావు నివాళి



**రావులపాలెం పెన్ పవర్ నవంబర్11:**కోనసీమ జిల్లా వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ రుద్రరాజు వెంకట సూర్యసత్య అచ్యుత రామరాజు (రమేష్ రాజు) అకాల మరణం పట్ల ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మంగళవారం ఆయన రమేష్ రాజు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రమేష్ రాజు మరణం వాడపల్లి ప్రాంతానికి తీరని లోటుగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా సేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.

## బాధ్యత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఎటపాక ఎస్సై అప్పలరాజు..



**ఎటపాక ,పెన్ పవర్ ,నవంబర్ 11:**
ఎటపాక మండల పరిధిలోని నల్లకుంట గ్రామంలో సోమవారం రాత్రి తెల్లం.శ్రీను,తెల్లం.సత్యరాజు ల నివాస గృహాలు (తాటి ఆకుల ఇల్లు) విద్యుత్ ఘాతానికి గురయ్యారు,ఆ కుటుంబాలకు ఎటపాక మండల సబ్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు వారి సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని చేరుకొని కుటుంబీకులను ఓ దర్శి తన వంతు సహాయంగా రెండు కుటుంబాలకు 50 కేజీల రైస్,5 వేల రూపాయల నగదు నిత్యవసర సరుకులు బాధితులకు అందజేశారు,

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిరసిస్తూ బైక్, కార్ ర్యాలీ...

**అడ్డతీగల, పెన్ పవర్,నవంబర్ 11:** బుధవారంమాజీముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామం నుండి రంపచోడవరం వరకు మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ నిరసిస్తూ, కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అనంత. ఉదయభాస్కర్ మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి. ధనలక్ష్మి ఆధ్వర్యంలో బైక్, కార్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంపచోడవరంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం జరుగుతుందని వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని అనంత.బాబు కోరారు.

## అమరుల పోరాట స్ఫూర్తితో పోరాడుదాం






కర్నాకుల వీరాంజనేయులు

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 11:** గోదావరి లోయ ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా భూమి, భుక్తి, విముక్తి కోసం అసువులు బాసిన అమర వీరులను స్మరించుకుంటూ ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, పిడిఎస్ యు(వి), ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) ప్రజా సంఘాల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జగ్గంపేట ట్రావెల్స్ బంగ్లా ఆవరణలో అమరవీరుల సంస్మరణ సభ పిడిఎస్ యు (వి)రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ అధ్యక్షతన జరిగింది. ముందుగా బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఆఫీసు వద్ద నుండి పోలీస్ స్టేషన్, బస్టాండ్ మీదగా పంచాయతీ కార్యాలయం వరకు, తిరిగి సభాస్థలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, ప్రజా, కార్మిక, వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సభ నిర్వహించారు. సభలో ముందుగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో ప్రజలందరూ సమానంగా బ్రతకాలని, అసమానతలు పోవాలని, దున్నేవానికి భూమి దక్కాలని జరుగుతున్న పోరాటాల్లో అనేకమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని, వారి త్యాగం ఎనలేనిదని కొనియాడారు. 78 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో అనేక అసమానతలు, రుగ్మతలు పెరిగిపోయాయని , ప్రజా హక్కులు కాలరాయపడుతున్నాయని, నియంతృత్వం పెరుగు పెరిగిపోయిందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రగతిశీల శక్తులను, అభ్యుదయ వాదులను, కవులను, కళాకారులను మేధావులపై అక్రమ కేసులు బనాయించి అణిచి వేస్తున్నారని దుయ్యబట్టారు. మధ్యభారత అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడం కోసమే ఆపరేషన్ కగార్ ను అమలు జరుపుతూ మారణకాండ సృష్టిస్తున్నారని ఆరోపించారు. అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తే అడవులు నాశనం చేస్తారని, కాలుష్యం పెరిగిపోతుందని పర్యావరణ సమతుల్యత దెబ్బతిని ఆదివాసీలే కాకుండా ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడతాయని అన్నారు. జగ్గంపేట మండలంలోని మల్లిసాల గ్రామ పరిధిలో ఉన్న 580 ఎకరాల పోరంబోకు భూములను నాలుగు దశాబ్దాల కాలంగా నిర్బంధాలను, కేసులను, భూస్వాముల దాడులను ఎదుర్కొని పోరాడుతున్న మల్లిసాల, గోపాలపురం గ్రామాల ప్రజలకు ఆ భూములు పంచాలని, పరిశ్రమల ఏర్పాటును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం , ఆత్మగౌరవం కోసం, అసమానతలు, వివక్షత, దోపిడి , పీడనలేని సమాజం కోసం అమరవీరుల పోరాటస్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, అధ్యక్షులు మడికి సత్యం, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కే రామలింగేశ్వరరావు, ఎల్లే సత్తిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) దొక్కులూరి సంగీత, నాయకులు రెడ్డి దుర్గాదేవి, చింతపల్లి రత్నం, మహాలక్ష్మి,పిడిఎస్యు(వి) జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు సోమరాజు, నాగమణి అక్క, కే గోపాలపురం, మల్లి సాల నాయకులు వెంకటేశులు పోచమ్మ ,అబ్బులు, అప్పారావు, గుర్రప్పాలెం నాయకులు నారాయణ మూర్తి, జడ్ రాగంపేట నాయకులు బత్తిన రమణ, సామ్యూల్, డాన్ శ్రీను, సోమరాజు, దేవి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కృత్రిమ అవయవాలు





**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 11:**దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన రాజమహేంద్రవరం, పోలవరం, గోపాలపురం, వేళ్ళ చింతలగూడెం, లక్ష్మీపురం, పల్లంట్ల గ్రామాలకు, ఇతర జిల్లాలకు చెందిన, ఎన్టీఆర్, గుంటూరు, నంద్యాల, విజయవాడ జిల్లాలకు చెందిన యాక్సిడెంట్స్, షుగర్ వల్ల కాళ్ళు కోల్పోయిన 20 మంది దివ్యాంగులకు జైపూర్ లెగ్స్ ఇప్పించడానికి సెలెక్ట్ చేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు అబెద్నెగో తెలిపారు. ఈ నేపథ్యంలో అబెద్నెగో మాట్లాడుతూ వీరికి విజయవాడలోని సుదక్షిణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లెనిన్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కొలతల శిబిరానికి తీసుకుని వెళ్లి రావడం జరిగిందని అన్నారు. ప్రయాణ ఖర్చుల నిమిత్తము తాళ్లపూడి మంగన్న సర్జికల్ అండ్ మెటర్నటీ నర్సింగ్ హెూమ్ డాక్టర్ మూర్తి 7,000 రూపాయలు, టీచర్ మోహన్ 1000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, సాధానాల కిషోర్, వేములూరి రాజు లు పాల్గొన్నారు. ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ

కృత్రిమ అవయవాలు కావలసినటువంటి వారు సంస్థను సంప్రదించవలెనని తెలిపారు. 9391089381 నంబర్ కు కాల్ చేయవలెనని అన్నారు. ఉచితముగా కృత్రిమ అవయవాలు అందిస్తామని తెలియజేసారు. ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు.

## సర్పంచ్ ఆదేశాలతో పుంత రోడ్ లో చెత్త తొలగింపు



**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 11:**డి వద్ద నుండి అన్నదేవరపేటకు వెళ్ళే పుంత రోడ్డు ప్రక్కన గ్రామము నుండి సేకరించిన చెత్త, చెదారములతో రోడ్డు పైన పేరుకుపోవటం జరిగింది. ఈ చెత్త వలన రైతులు తమ పొలాలకు వెళ్ళుటకు ఇబ్బందులు కలుగుతుందని పంచాయతీకి వచ్చి తెలిపియున్నారు. దీనిపై సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు వెంటనే స్పందించి రోడ్డు ప్రక్కన గల పెద్ద గొయ్య లోనికి తరలించుటకు జేసీబీ, ట్రాక్టర్లు ఏర్పాటు చేశారు. విషయం తెలిపిన వెంటనే పనులు ప్రారంభించినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# చింతల నామవరంలో అధ్వానం స్థితి స్థితిలో స్మశానం

## మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11:**రూరల్ మండలం చింతల నామవరంలో ఉన్న స్మశాన స్థలములో మంచినీరు, ప్రజలు కూర్చునేందుకు విశ్రాంతి షెడ్లు, దహన పీఠికలు తదితర మౌలిక వసతులు లేక అద్వాన స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. సమాజంలో బ్రతికున్నంత కాలం ఎలా జీవించినప్పటికీ, కనీసం జీవిత చరమంకంలో ప్రతి మనిషి గౌరవ మర్యాదలతో అంతిమ సంస్కారాలు దక్కాలని ఆశిస్తారన్నది సహజం. రాజమండ్రి వంటి నగరాల్లో ఆధునిక స్మశాన వాటికల ను ఏర్పాటు చేసి ఘనంగా, గౌరవంగా అంతిమ సంస్కారాలను నిర్వహిస్తున్నాయి. అయితే నేటికి గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాలుగా మౌలిక వసతులు అభివృద్ధి బాట పట్టినప్పటికీ, స్మశాన వాటికల పరిస్థితి మాత్రం అద్వాన స్థితిలో కూనరిల్లు తున్నాయి. చింతల నామవరం గ్రామంలో పంచాయతీ పరంగా ఆదాయ పరిస్థితులు, అభివృద్ధి బాటలో పయనిస్తోంది. ఈ పంచాయతీకి శివారున 3 ఎకరాల విస్తీర్ణంలో స్మశాన వాటిక ఉన్నప్పటికీ మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్మశాన వాటిక చుట్టూ కంచే గాని, ప్రహరీ గోడ గాని లేకపోవడం వల్ల అసాంఘిక శక్తులకు అడ్డా గా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. కుక్కలు, పందులు వంటి జంతువులు మృతదేహాలను భూమి పైకి తీసుకువచ్చి తినేస్తున్నాయని దశ,దిన,కర్మలు చేసుకోవడానికి ఇబ్బందిగా మారాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. స్మశాన వాటికలో అంతిమ సంస్కారానికి అవసరమైన స్నానాలు చేసేందుకు నీటి వసతి, దహన సంస్కారాలు చేసేందుకు ఆధునిక చితి పీఠికలు, విశ్రాంతి గదులు, పవిత్ర చితభస్మం భద్రపరిచే లాకర్లు తదితర సౌకర్యాలు లేక దశాబ్దాలుగా గ్రామ ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నమని గ్రామానికి చెందిన జనసేన నాయకుడు నీలపాల రామకృష్ణ వాపోయారు. గత కొంత కాలంగా ప్రజా ప్రతినిధులకు, సంబంధిత మండల, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని ,స్మశాన వాటిక సంబంధించి మౌలిక వసతులు కల్పించాలని,అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి పత్రాలు అందజేసామని ,అయితే స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు కేటాయించాలని, గ్రామంలో స్మశాన వాటికలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని ప్రజా సంఘాల తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.

# వాడపల్లి మాజీ చైర్మన్ రమేష్ రాజుకు చిర్ల జగ్గిరెడ్డి శ్రద్ధాంజలి



**రావులపాలెం పెన్ పవర్ నవంబర్ 11:**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు అకాలమరణం పట్ల తీవ్ర విషాదం వ్యక్తమైంది.

మంగళవారం ఆయన భౌతికకాయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన స్వయంగా పార్దివదేహాన్ని మోసి గౌరవ నివాళులు అర్పించారు.

రమేష్ రాజు గ్రామ అభివృద్ధి, ప్రజా సేవల పట్ల చూపిన అంకితభావం చిరస్మరణీయమని జగ్గిరెడ్డి పేర్కొన్నారు.

ఆయన ఆకస్మిక మరణం వాడపల్లి ప్రజలకు తీరని లోటు అని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బాలేపల్లి ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం జయంతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11:**మౌలానా అబ్దుల్ కలాం అజాద్ 137 వ జయంతి సందర్భంగా స్థానిక జాంపేట మార్కెట్ వద్ద గల అజాద్ చౌక్ లో ఆయన జయంతి వేడుకలుమంగళవారం ఘనంగా జరిగాయి. అబ్దుల్ కలాం సమితి అధ్యక్షులు సెహనశా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో నగర కాంగ్రెస్ పార్టీ తరపున అధ్యక్షులు బాలేపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని మౌలానా అబ్దుల్ కలాం కి నివాళులు అర్పించారు. ఈసందర్భం గా బాలేపల్లి మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర ఉద్యమం లో మౌలానా ప్రముఖ పాత్ర పోసించారని, స్వాతంత్ర అనంతరం దేశ మొదటి విద్యా శాఖ మంత్రివర్యులు గా పనిచేసి విద్యా వ్యవస్థ లో పెను మార్పులు తీసుకొని వచ్చారన్నారు. దేశంలో ఐఐటీ లు, యూనివర్సిటీ లు స్థాపించి ఈనాటి దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. దేశములో హిందూ, ముస్లిం ఐక్యతకు ఇదే నిదర్శనమని నేటి మత తత్వం శక్తుల మాయ లో పడవద్దన్నారు. కొవ్వూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం సేవలు నిత్య స్మరనీయమని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం లో మహ్మద్ అలీ, లాలఖాన్ మజీద్ అధ్యక్షులు, ఆరీఫ్, నయీమ్ ఉదీన్, సల్మాన్, భాష, ఖాన్ బాబు, మొయిన్, రబ్బానీ, షబ్బిర్, కాంగ్రెస్ నాయకులు ఇజ్జరౌతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# పర్యాటక రంగంలో సరికొత్త గా హెూమ్ స్టే విధానం ప్రారంభం

**బడ్జెట్ వసతి, స్థానికులకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం – కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11:**రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడం, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడం లక్ష్యంగా "హెూమ్ స్టే , బెడ్ బ్రేక్‌ఫాస్ట్ విధానం 2024-2029"ను ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు

హెూమ్ స్టే యజమానులు 7సంవత్సరాలపాటు 100 శాతం ఎస్ జి ఎస్ టి తిరిగి చెల్లింపు, మొదటి మూడు సంవత్సరాలపాటు ఉచిత రిజిస్ట్రేషన్, విద్యుత్, నీరు, చెత్త , ఆస్తి పన్ను రేట్లలో గృహ వినియోగ రేట్లు వర్తించను న్నాయన్నారు. పీఎం సూర్యఘర్ యోజన కింద సబ్సిడీపై సౌరశక్తి వ్యవస్థలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు , ముద్రా పథకం ద్వారా తక్కువ వడ్డీ రుణాలు అందుబాటులో ఉంటాయన్నారు.

ఈ విధానం లో పర్యాటకులకు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన వసతి లభించడమే కాకుండా, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయనీ కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ముఖ్యంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి ఇది నూతన దిశానిర్దేశం అవుతుందని పేర్కొన్నారు. హెూమ్ స్టేలు ఏర్పాటు చేయాలనుకునే యజమానులు తమ నివాస గృహంలో కనీసం ఒక గది నుండి గరిష్టంగా ఆరు గదుల వరకు పర్యాటకులకు అద్దెకు ఇవ్వవచ్చు నని తెలియ చేశారు. యజమాని తప్పనిసరిగా ఆ ప్రాంగణంలో నివసిస్తూ ఉండాలనీ , హెూమ్ స్టేలో ఏసీ, టీవీ, ఇంటర్నెట్, ఫర్నీచర్, పరిశుభ్ర వాతావరణం, తాగునీరు, భద్రతా సదుపాయాలు ఉండాలన్నారు. హెూమ్ స్టే సమయంలో ప్రతి పర్యాటకుడి గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. స్వదేశ దర్శన్ (గిరిజన పర్యాటక) పథకం కింద ఈ విధానంలో కొత్త హెూమ్ స్టే యజమానులకు రూ.5 లక్షల ప్రోత్సాహకం, పాత హెూమ్ స్టే పునరుద్ధరణకు రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. హెూం స్టే పథకంలో శిక్షణ ,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కూడా ఉంటాయనీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ, ఇతర సంస్థల ద్వారా అతిథ్య సేవలు, పరిశుభ్రత, భద్రత, సేవా నాణ్యత అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు, యువతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఈ ఆర్ పి, ఎన్ ఆర్ ఎల్ ఎం సంస్థలతో భాగస్వామ్యంలో ఆర్థిక మౌలిక వసతుల మద్దతు ఇవ్వనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. నమోదు, పాలన బాధ్యతలు ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ఆధ్వర్యంలో ఉంటాయన్నారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్ దరఖాస్తులను పరిశీలిస్తుందన్నారు. హెూమ్ స్టే నమోదు చెల్లుబాటు 2 సంవత్సరాలు, తదుపరి పునరుద్ధరణ అవసరం అన్నారు. హెూమ్ స్టేలను సిల్వర్ (ప్రాథమిక సౌకర్యాలు) గోల్డ్ (ప్రీమియం ప్రమాణాలు) వర్గాలుగా విభజిస్తారన్నారు.మరిన్ని వివరాలకు పర్యాటక శాఖ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని జిల్లా పర్యాటక అధికారి పి.వెంకటాచలం తెలిపారు.

# పోలీసుల అప్రమత్తత.. బాధితులకు మొబైళ్లు తిరిగి రావులపాలెం టౌన్ పోలీసులు ఆదర్శంగా



**రావులపాలెం పెన్ పవర్ నవంబర్11:**రావులపాలెం ప్రజల ఆస్తి రక్షణలో తమ సేవా ధర్మాన్ని మరోసారి నిలబెట్టారు రావులపాలెం టౌన్ పోలీసులు. పట్టణ పరిధిలో గత కొంతకాలంగా పోయిన 11 మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి, వాటిని యజమానులకు తిరిగి అందజేశారు.మంగళవారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఐ శేఖర్‌బాబు రూ. 4.20 లక్షల విలువ గల మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ృ "ఫోన్లు తిరిగి దొరుకుతాయని ఊహించలేదు, పోలీసులు చురుకుగా వ్యవహరించి తిరిగి ఇచ్చినందుకు కృతజ్ఞతలు" అన్నారు.సిఐ ఎం.శేఖర్‌బాబు మాట్లాడుతూ ృ

"ఫోన్ తప్పిపోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. ట్రేసింగ్ పద్ధతుల ద్వారా ఫోన్లను కనుగొనడం సాధ్యం. ఫోన్ దొరికిన తర్వాత తప్పుడు ఉపయోగాలు, ఆర్థిక మోసాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని సూచించారు.అక్రమ కార్యకలాపాలు, చోరీల నియంత్రణలో ప్రజలు సహకరిస్తే పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయగలమని తెలిపారు.కార్యక్రమంలో ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తత –నిబద్ధత – ప్రజాభద్రత

రావులపాలెం పోలీసుల ఈ సేవా చర్య స్థానిక ప్రజల్లో ప్రశంసలు అందుకుంది.

# 15న రామచంద్రపురంలో భారీ ఉద్యోగ మేళా

**జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**



**రామచంద్రపురం, నవంబర్ 11 పెన్ పవర్:**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నెల 15న రామచంద్రపురం ఉపాధి భవన్‌లో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్టు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్క రించారు. ఈ ఉద్యోగ మేళాను ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు వెల్లడించారు. వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ – "నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం మా ప్రధాన లక్ష్యం. ఈ జాబ్ మేళా ద్వారా పలువురు యువతకు ఉపాధి లభిస్తుంది" అన్నారు. పదోతరగతి, ఇంటర్,ఐటీఐ,డిప్లొమా, ఏదైనా డిగ్రీ, ఫార్మసీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. మొత్తం 10 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూల కోసం హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని, మరిన్ని వివరాల కోసం 99484 04165, 99888 53335 నంబర్లలో సంప్రదించవచ్చని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సూచించారు.

# చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబర్చిన నారాయణ విద్యార్థిని



**జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన గగన**

**కాకినాడ రూరల్, నవంబర్ 11 పెన్ పవర్:** మినిస్ట్రీ ఆఫ్ పవర్, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ విద్యుత్ సంరక్షణ అవగాహన చిత్రలేఖన పోటీ %-% 2025 లో నారాయణ ఇ-టెక్నో ఒలింపియాడ్ పాఠశాల, అశోక్‌నగర్ బ్రాంచ్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని వి.గగన రాష్ట్ర స్థాయిలో ఎంపికై మెరుగైన ప్రతిభ కనబర్చింది.ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ రవికిషోర్ తెలియజేశారు.గగన ప్రదర్శించిన సృజనాత్మకత, చిత్రకళా నైపుణ్యం జడ్జీలను ఆకట్టుకున్నదని తెలిపారు.ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పొంగూరు రమాదేవి, ఆర్%ఒ%డి హెడ్ రవి కుమార్,ఏజీఎం రాఘవేంద్ర రావు, కోఆర్డినేటర్ సుంకర మూర్తి, అకడమిక్ డీన్ సునీల్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఇన్‌చార్జ్ నిస్సి గగనను అభినందించి,జాతీయ స్థాయిలో కూడా అగ్రస్థానం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్కూల్ బస్సు వెనుక చక్రాల కింద పడి చిన్నారి మృతి

**ఆత్రేయపురం మండలంలోని వేలిచేరు గ్రామంలో విషాదం**



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 11**: మండలంలోని వేలిచేరు గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికులను కలచివేసింది. గ్రామానికి చెందిన నాగిరెడ్డి హరిణి వరలక్ష్మి (7) అనే బాలిక స్కూల్ బస్సు వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతిచెందింది.

వివరాల ప్రకారం ృ హరిణి తన తల్లి నాగిరెడ్డి సురేఖతో కలిసి అన్నయ్య పవన్‌ను స్కూల్ బస్సు ఎక్కించేందుకు వెళ్లింది. ఈ క్రమంలో చిన్నారి అనూహ్యంగా బస్సు వైపు పరిగెత్తడంతో బస్సు వెనుక చక్రాల కింద పడిపోయింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందింది.

ఈ ఘటనపై బాలిక తల్లి సురేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్రేయపురం ఎస్‌ఐ ఎస్.రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా డాక్టర్ బి. శ్రీదేవి, డిప్యూటీ డెమోగా పి. సత్యవతి లు బాధ్యతలు స్వీకరణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11**
జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా డాక్టర్ బి. శ్రీదేవి, డిప్యూటీ డెమోగా పి. సత్యవతి లు బాధ్యతలు స్వీకరించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా డాక్టర్ బి. శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. డిప్యూటీ డెమోగా పి. సత్యవతి కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు. సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.
కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి. శ్రీదేవి మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, టీకాల కార్యక్రమం, ప్రజా ఆరోగ్య కార్యకలాపాలను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## కుయ్యేరు గ్రామంలో 50వ కార్తీక దీపారాధన మహోత్సవం ఘనంగా

* ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసంశెట్టి సత్యం





**కాజులూరు మండలం, నవంబర్ 11 ,పెన్ పవర్:**
కుయ్యేరు గ్రామంలోని శీలం వారి వీధిలో 50వ కార్తీక దీపారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. గ్రామమంతా దీపాల వెలుగులతో నిండిపోవడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం హాజరై దీపారాధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ "ఇంత అద్భుతమైన ఆధ్యాత్మిక కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి భాగస్వామిని చేసినందుకు నేను ఎంతో ఆనందంగా భావిస్తున్నాను. కార్తీక మాసం పుణ్యకాలం మనలో భక్తి, ఆత్మశాంతి నింపుతుంది" అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు పెన్నాడ నాగబాబు, శీలం వెంకట్రావు, శీలం శ్రీనివాసు, శీలం రవిబాబు, పెంకే శ్రీనివాసు, కోట సూర్యప్రకాశ్, కడియాల అయ్యప్ప, శీలం సత్యనారాయణ, కడియాల కొండ, శీలం సూరిబాబు, కొప్పిశెట్టి సూర్యనారాయణ, చింతపల్లి రాంబాబు, కడియాల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలంతా దీపారాధనలో పాల్గొని భక్తి, ఆనందాలతో వేడుకను విజయవంతం చేశారు.

## వచ్చే మార్చి లో జరిగే పదవ, వొకేషనల్ పబ్లిక్ పరీక్షల ఫీజుల చెల్లింపు షెడ్యూల్ విడుదల

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్, మార్చి 2026లో జరగనున్న పదవ తరగతి, వొకేషనల్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఫీజుల చెల్లింపు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా పాఠశాల విద్యాధికారి కె. వాసు దేవరావు మంగళవారం తెలిపారు.
రెగ్యులర్, ఒకసారి ఫెయిల్ అయిన విద్యార్థుల ఫీజు చెల్లింపు షెడ్యూల్ ఈ క్రింది విధంగా ఉందని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంస్థల అధిపతులకు తెలియజేశారు. ఆలస్య రుసుము లేకుండా ఈనెల 13వ తేదీ నుండి 25-11-2025 వరకు, రూ.50 ఆలస్య రుసుముతో: 26-11-2025 నుండి 03-12-2025 వరకు,
రూ.200 ఆలస్య రుసుముతో 04-12-2025 నుండి 10-12-2025 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో 11-12-2025 నుండి 15-12-2025 వరకు చెల్లించాల్సిందన్నారు. గడువు తేదీల్లో ఏదైనా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించబడిన పక్షంలో, తదుపరి పని దినాన్నే గడువు తేదీగా పరిగణిస్తారు.
ఫీజులు అందుబాటులో ఉన్న స్కూల్ లాగిన్ ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. సి ఎఫ్ ఎం ఎస్ లేదా బ్యాంక్ చలాన్ల ద్వారా చెల్లింపులు అంగీకరించరన్నారు. గడువు తేదీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించవన్నారు. సర్వర్‌లో భారమైన ట్రాఫిక్ నివారించేందుకు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే చెల్లించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.
మాన్యువల్ నామినల్ రోల్స్ సమర్పిం చాల్సిన అవసరం లేదన్నారు.ఫీజు చెల్లింపు విధానం ఎస్ ఎస్ సి పరీక్ష ఫీజు దరఖాస్తు యూజర్ మాన్యువల్‌లో స్పష్టంగా అందుబాటులో ఉందన్నారు.
రెగ్యులర్ విద్యార్థులు (అన్ని సబ్జెక్టులకు): రూ.125, 3 కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125, 3 సబ్జెక్టుల వరకు రూ.110
వృత్తి విద్యా విద్యార్థులకు అదనంగా రూ.60
వయస్సు నిర్ధారణ రుసుము రూ. 300
అదనంగా, ప్రధానోపాధ్యాయులు 12-11-2025 లోపు యు డి ఐ ఎస్ ఈ పోర్టల్ లో విద్యార్థుల డేటాను నవీకరించి, ధృవీకరించారని నిర్ధారించుకోవాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే ఫీజులు చెల్లించి, పరీక్షా ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా విద్యాధికారి కె. వాసు దేవరావు కోరారు.

## ధవళేశ్వరం ఎం ఎస్ ఎం ఇ ఈ పార్కు లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన

* 15 కోట్లతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు
* 26 యూనిట్లు, 34 వేల చదరపు అడుగుల విస్తీర్ణం లో భవన నిర్మాణం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11:**ధవళేశ్వరం ఎస్ ఎం ఎ ఈ పార్కు ప్రాంగణంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రధాన అతిథిగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఇప్పటికే 12 పరిశ్రమలు విజయవంతంగా పనిచేస్తున్నాయి. యువతకు 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో కూటమి ప్రభుత్వం యువతకు నైపుణ్యం పెంచే విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తోందన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలని అన్నారు. నవంబర్ 18న నారా లోకేష్ జిల్లాకు రానుండగా, విద్యార్థులు , యువత తమ సమస్యలు, అభివృద్ధి ప్రతిపాదనలు తెలియజేయాలని వెల్లడించారు. ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ వివరాలను గోరంట్ల వెల్లడిస్తూ, 2 ఎకరాల్లో ప్రతిపాదిత ఈ ప్రాజెక్టు ద్వారా 26 యూనిట్లు స్థాపించబడతాయన్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 34,444.51 చదరపు అడుగులు కాగా, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 5.15 కోట్లుగా ఉందన్నారు. ఇది సూక్ష్మ, చిన్న స్థాయి యూనిట్లకు 'ప్లగ్ అండ్ ప్లే' సౌకర్యాలను అందించే ఆధునిక పారిశ్రామిక భవనం అవుతుందన్నారు. తయారీ, అసెంబ్లింగ్, సేవా రంగాల యూనిట్లు రూపు దిద్దుకుని మరికొందరికి ఉద్యోగ అవకాశాలు సాధ్యమవుతుందని తెలిపారు.
శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు మాట్లాడుతూ %-% "ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయకమన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ,పరిశ్రమల ఏర్పాటు ద్వారా జిల్లాలో ఉద్యోగావకాశాలు సృష్టించబడు తున్నాయన్నారు. యువత తమ సెల్‌ఫోన్ సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మక మార్గంలో ఉపయోగించాలన్నారు. ఎం ఎస్ ఎం ఇ రంగంలో 15 కోట్ల రూపాయలతో చిన్న, మధ్య తరహా యూనిట్లు ఏర్పాటువ్వుతాయన్నారు .ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో ఆసక్తి ఉన్న వారు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనీ కోరారు. మీ ఆలోచనలను ప్రోత్సహించి, ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందన్నారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, ఎపిఐఐసి లిమిటెడ్ జోనల్ మేనేజర్ రమణా రెడ్డి, ఎపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, డీఐవో శ్రీవనిధర్ రామన్, ఎంపీపీ (కడియం) వి. ప్రసాద్, ఎంఎస్ఎంఈ చైర్మన్ జార్జీ బాబు, ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మచ్చేటి ప్రసాద్, మజ్జి పద్మావతి, పండూరి అప్పారావు, యానాపు యేసు, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, పి. అప్పారావు, ఎం. ప్రసాద్, స్థానిక నాయకులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్య బస్తా రైతుల వద్ద నుంచే కొనుగోలు



**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కట్టుంగలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 11**
ప్రజలతో పాటు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ం
"ప్రతి ధాన్యం బస్తాను ప్రభుత్వం రైతుల నుంచే కొనుగోలు చేస్తుంది. ఇందుకోసం రూ. 5వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సమీకరించింది. రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ధైర్యంగా ధాన్యం విక్రయించాలి. కొనుగోలు అనంతరం నగదు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుంది" అన్నారు.మొంథా తుఫాను వల్ల పంటలకు తీవ్ర నష్టం జరిగిందని పేర్కొంటూ, 6614 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారని తెలిపారు. నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.హెక్టార్‌కు వరి రైతులకు రూ. 25,000, అరటి రైతులకు రూ. 35,000, మిగిలిన పంటలకు రూ. 25,000 నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు. గతంలో కన్నా ఎక్కువ మొత్తంలో సహాయం అందిస్తున్నామని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తుఫాను మరుసటిరోజే జిల్లాకు వచ్చి రైతుల కష్టాలు తెలుసుకున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీలను వరికి రూ.17,000 నుండి రూ.25,000కు, అరటికి రూ.34,000కు పెంచారు" అని ఎమ్మెల్యే వివరించారు.నియోజకవర్గంలో 13 వేల మందికి 25 కేజీల బియ్యం, 5 రకాల నిత్యావసర వస్తువులు, అలాగే 29 వేల అగ్నికుల క్షత్రియ కుటుంబాలకు కూడా నిత్యావసరాలను అందజేశామని తెలిపారు.ధాన్యం కొనుగోలు రేట్ల వివరాలు చెబుతూ, ఎమ్టీయూ 7029, ఎంటీయూ 1318 రకాల వరికి 100 కేజీలకు రూ.2,369లు, 75 కేజీల బస్తాకు రూ.1,777లు చొప్పున కొనుగోలు జరుగుతుందని తెలిపారు.
రైతులు ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని, ధాన్యం సేకరణపై దుష్ప్రచారాలను నమ్మవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం పనిచేస్తుంది అని హామీ ఇచ్చారు.కట్టుంగలో ఇంటి స్థలాలు, రజక కమ్యూనిటీ హాల్, సిమెంట్ రోడ్డు వంటి స్థానిక సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో దీపోత్సవము...



**శేంక రవి శివ ప్రసాద్ కాంతి దంపతులు..**

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 11:**
కోరుకొండ శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో దీపోత్సవ కార్యక్రమం శేంక రవి శివ ప్రసాద్ కాంతి దంపతులు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దీపాల అలంకరణ చేపట్టి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శేంక రామకృష్ణ దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన సేవలే పోలీసుల లక్ష్యం - ఎస్పీ అద్నాన్ నయీం అస్మి







**భీమవరం, పెన్ పవర్ నవంబర్ 11:**పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు శాఖ క్రమశిక్షణతో పాటు దర్యాప్తులో నాణ్యతను పెంచి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటూ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అన్నారు. జిల్లా పోలీసు అధికారులతో అక్టోబర్ నెలవారీ నేర సమీక్షా సమావేశం మంగళవారం భీమవరం పోలీసు కార్యాలయంలో నిర్వహించారు.
జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్న ఈ సమావేశంలో గ్రేవ్ కేసులు, పోక్సో, రోడ్డు ప్రమాదాలు, శాంతిభద్రతలు, కొత్త క్రిమినల్ చట్టాల అమలు వంటి అంశాలను ఎస్పీ సమీక్షించారు.
గ్రేవ్ మరియు పోక్సో కేసుల దర్యాప్తులో వేగం, నాణ్యత తప్పనిసరిగా ఉండాలని, విచారణలకు గైర్హాజరైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త బి ఎన్ ఎస్ , బి ఎన్ ఎస్ ఎస్ చట్టాల ప్రకారం ఛార్జిషీట్‌లను నిర్ణీత గడువులో సమర్పించాలని సూచించారు.
మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులు, ఎండీపీఎస్ మరియు సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్తీక మాసంలో శాంతిభద్రతలను పటిష్టం చేయాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వి.భీమారావు, డీఎస్పీలు జయసూర్య, శ్రీ వేద, విశ్వనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యర్రవరం లో ఉపాధి హామీ పనులపై యాక్షన్ ప్లాన్.




**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 11:**
మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు అధ్యక్షతన గ్రామసభ మంగళవారం నిర్వహించారు. యర్రవరం గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026 - 27 సంవత్సరానికి సంబంధించి ఫైనల్ యాక్షన్ ప్లాన్ పై గ్రామసభ నిర్వహించారు. ఇప్పటికే గ్రామంలో వివిధ రకాల వ్యవసాయ పంట కాలవల, పలు వ్యవసాయ క్షేత్రంలో పనులు గుర్తించి,ప్రణాళిక సిద్ధం చేశారు.వచ్చే ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందని సభకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నీరుకొండ సత్యనారాయణ, బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, కార్యదర్శి రామరాజు వర్మ, టెక్నికల్ అసిస్టెంట్ కనూరి మంగాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ చక్రవర్తి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు వనరులు పెంపొందించేందుకు కృషి చేయాలి






**-డిప్యూటీ ఎంపీడీవో ఇందిర**

**ఏలూరు నవంబర్ 11 పెన్ పవర్ :** పెదపాడు మండలంలో గ్రామ పంచాయతీలు గ్రామంలో ఉన్న వనరులను వినియోగించి ఏ విధంగా ఆదాయం పెంపొందించుకోవాలి అనే అంశంపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు,సర్పంచ్లకు రెండు రోజులపాటు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండలములోని గ్రేడ్-1 నుండి గ్రేడ్-6 వరకు కార్యదర్శులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ఎంపీడీవో అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో నిర్వహించిన గ్రామ సంఘాల తీరుపై సమావేశంలో చర్చించారు. గ్రామంలో ఉన్న వనరులను వినియోగించుకొని గ్రామపంచాయతీల ఆదాయాన్ని పెంచాలన్నారు. ఇంటి పన్నులు బకాయిలు వసూలు చేయాలని, గ్రామాలలో చెరువులను వేలంపాటల ద్వారా ఆదాయం పెంచాలని, గ్రామాల్లో ఖాళీ స్థలాలను పార్కులుగా, షాపింగ్ కాంప్లెక్స్ లుగా నిర్మించేందుకు ప్రణాళిక రచించి వాటి ద్వారా గ్రామ పంచాయతీల ఆదాయం పెంచాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో టి ఓ టి కొనికి కార్యదర్శి కాకర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లోని పలు రకాలుగా గ్రామపంచాయతీ హాజయాన్ని ఎలా పెంపొందించుకోవాలి అన్న అంశంపై కార్యదర్శులకు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో వట్లూరు కార్యదర్శి మేక శ్రీనివాస్, పెదపాడు కార్యదర్శి డి వినోద్ కుమార్, అప్పన వీడు కార్యదర్శి సిహెచ్ పద్మారావు, ఏపూరు కార్యదర్శి వీర శివయ్య, కలపర్రు కార్యదర్శి సుమలత,పాత ముప్పర్రు కార్యదర్శి భవాని, పునుకొల్లు కార్యదర్శి కోటా పార్వతి, కొక్కిరిపాడు కార్యదర్శి రామ్ గణేష్, సచ్చివోలు కార్యదర్శి రుక్మిణి, వడ్డిగూడెం కార్యదర్శి వినయ్ కుమార్, రాజుపేట కార్యదర్శి పూడి రమేష్, తాళ్ల గూడెం కార్యదర్శి విజయ్ కుమార్, జయపురం, పునుకొల్లు కార్యదర్శి నరసింహ రాజు, కొత్తూరు కార్యదర్శి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు వనరులు పెంపొందించేందుకు కృషి చేయాలి





**-ఎంపీడీవో పద్మావతి దేవి**

**ఏలూరు నవంబర్ 11 పెన్ పవర్ :** భీమడోలు మండలంలో గ్రామ పంచాయతీలు గ్రామంలో ఉన్న వనరులను వినియోగించి ఏ విధంగా ఆదాయం పెంపొందించుకోవాలి అనే అంశంపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు,సర్పంచ్లకు రెండు రోజులపాటు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలములోని గ్రేడ్-1 నుండి గ్రేడ్-6 వరకు కార్యదర్శులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పద్మావతి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో నిర్వహించిన గ్రామ సంఘాల తీరుపై సమావేశంలో చర్చించారు. గ్రామంలో ఉన్న వనరులను వినియోగించుకొని గ్రామపంచాయతీల ఆదాయాన్ని పెంచాలన్నారు. ఇంటి పన్నులు బకాయిలు వసూలు చేయాలని, గ్రామాలలో చెరువులను వేలంపాటల ద్వారా ఆదాయం పెంచాలని, గ్రామాల్లో ఖాళీ స్థలాలను పార్కులుగా, షాపింగ్ కాంప్లెక్స్ లుగా నిర్మించేందుకు ప్రణాళిక రచించి వాటి ద్వారా గ్రామ పంచాయతీల ఆదాయం పెంచాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో టి.ఓ.టి సూరప్ప గూడెం పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య మాట్లాడుతూ గ్రామాల్లోని పలు రకాలుగా గ్రామపంచాయతీ హాజయాన్ని ఎలా పెంపొందించుకోవాలి అన్న అంశంపై కార్యదర్శులకు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు పంచాయతీ కార్యదర్శి తనూజ, పొలసానిపల్లి కార్యదర్శి వి. జయరామ కృష్ణ, గుండుగొలను కార్యదర్శి రత్నాకర్, పూళ్ల పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సునంద, ఆగడాల లంక కార్యదర్శి బి సోములు, చెట్టున్నపాడు కార్యదర్శి స్ఫూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామివారి ఆభరణాలు పదిలం!



**కరప, పెన్ పవర్, నవంబర్ 11:** కరపలోని చారిత్రక దేవాదాయ శాఖకు చెందిన శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో అపురూపమైన ఆభరణాల తనిఖీ కార్యక్రమం ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తయింది. ఈ పరిశీలనలో దేవాదాయశాఖ నిబంధనల మేరకు అధికారులు ఆలయ ఆస్తుల విషయంలో పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం దేవాదాయశాఖ జుయలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ విళ్ళ పల్లంరాజు ఆలయాన్ని సందర్శించి, విలువైన ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పెద్దింటి గోపాలకృష్ణ స్వామివారి ఆభరణాలను భద్రతతో అధికారులకు అందజేశారు. దేవాదాయ శాఖ రికార్డుల ప్రకారం, స్వామివారికి చెందిన మొత్తం 15 వెండి ఆభరణాలు (1.650 కేజీలు బరువు), నాలుగు బంగారు ఆభరణాలు (2.250 గ్రాములు బరువు) ఉన్నట్లుగా అధికారులు నిర్ధారించుకున్నారు. ఈ ఆభరణాలను ప్రత్యేక అప్రయిజర్ ద్వారా తనిఖీ చేయించి, వాటి విలువ, నాణ్యత, పరిమాణం రికార్డులలో ఉన్నదానితో ఖచ్చితంగా సరిపోలాయని అధికారులు స్పష్టం చేశారు. పురాతన ఆలయాల ఆస్తుల పరిరక్షణలో భాగంగా జరిగే ఈ తనిఖీ ద్వారా శ్రీ వేణుగోపాల స్వామివారి ఆభరణాలు సురక్షితంగా, పదిలంగా ఉన్నట్లుగా అధికారికంగా ధృవీకరించబడింది. ధర్మకర్త సమక్షంలో, దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా జరిగిన ఈ పారదర్శక తనిఖీ, స్వామివారి ఆభరణాల విషయంలో భక్తులకు, అధికారులకు మరింత విశ్వాసాన్ని కలిగించింది.

# టిడిపిపార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం



- **టిడిపిపార్టీ మండలనాయకులు కార్యకర్తలు**
- **ముఖ్యఅతిథిగా హాజరైన కె.శ్రీనివాస్,యాదవ్**

**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.11**

మండలంలోని రేఖపల్లి టిడిపికార్యాలయంవద్ద మంగళవారంటిడిపిమండలఅధ్యక్షులు బొర్రానరేష్, కుమార్,అధ్యక్షతనలో టిడిపిపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంనిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంపచోడవరం నియోజకవర్గం అబ్జర్వర్, కె.శ్రీనివాస్,యాదవ్,హాజరుకావడం జరిగిందని,తెలిపారు మండలఎస్టీ సెల్ అధ్యక్షులుగా మడకంరాజు,కార్యదర్శి గా పాయం భాస్కరరావు,మండల బీసీ సెల్ అధ్యక్షులుగా కోట్ల శ్రీనివాస్,కార్యదర్శి ముత్యాల సత్యనారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షులుగా అల్లాడి అచ్చిరాజు,కార్యదర్శిగా గోలి సత్తిబాబు,మైనార్టీ సెల్ అధ్యక్షులుగా పులి సాహెబ్,కార్య దర్శిగాఎం.డి.రహీం, రైతుఅధ్యక్షులుగా నాలారపు సత్య నారాయణ,కార్య దర్శిగా సోడిమంచాలు,పైనతెలపబడి నవారిని టిడిపిమండల కమిటీ ద్వారా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల రామారావు,గొంది చంద్రయ్య,వాళ్ల వెంకటేశ్వర్ రెడ్డి,ముత్యాల సిద్ధు,పాయం రామారావు,బొర్రానరసింహా రావు,ముత్యాల చంద్రశేఖర్,సవలంరాజు,మామిడి రాజు, ముత్యాలరావు,ముత్యాల రమేష్,వాసు,శంకర్,మూర్తి, సుబ్బారావు,గొర్రె కృష్ణ,పోడియంరాజు,రఘు,ఐపతిరావు, దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.

# చీపురు పట్టి చెత్తను ఊడుస్తున్న సివిల్ సర్వీసెస్ అధికారులు





**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 11 :** మండలంలో పర్యటిస్తున్న సివిల్ సర్వీసెస్ అధికారులు మంగళవారం చీపురులు పట్టి చెత్తను ఊడుస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

మండలంలో 12 మంది సివిల్ సర్వీసెస్ ట్రైనీ అధికారులు యార్లగడ్డ సచివాలయం పరిధిలో యార్లగడ్డ గ్రామంలో చీపుర్లు చేతబట్టి, చెత్త ను ఊడ్చి ట్రై సైకిల్లో పోశారన్నారు. మంగళవారం ఉదయం ఏడు గంటలకే చీపుర్లు పట్టిన సివిల్ సర్వీసెస్ అధికారులు గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారని, ట్రైనింగ్ నిమిత్తం వచ్చిన అధికారులు గ్రామమంతా శుభ్రం చేశారని గ్రామస్తులు తెలిపారు. అనంతరం గ్రామంలో వివిధ అభివృద్ధి అంశాలపై అధికారులు గ్రామస్తులతో చర్చించారని తెలిపారు.

# రైతుల కల సాకారం - సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంతెన నిర్మాణానికి సహకారం






**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 11:**తుని నియోజకవర్గం కోటనందూరు మండలం బొద్దవరం గ్రామ రైతుల ఎన్నో ఏళ్ల కల నేడు నెరవేరింది. తాండవ నదిపై వంతెన నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఫౌండేషన్ సహకారం అందించింది.ప్రతి వర్షాకాలంలో తాండవ నది ఉప్పొంగడంతో రైతులు తమ పొలాలకు చేరుకోలేక, పంటల సంరక్షణలో ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాలన్న సంకల్పంతో రైతులు సానా సతీష్ బాబు ప్రజా దర్బార్లో అర్జీ సమర్పించగా, వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి ఫౌండేషన్ ద్వారా వంతెన నిర్మాణానికి ముందుకు వచ్చారు.బొద్దవరం గ్రామం సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా గుర్తింపు పొందిన విషయం తెలుసుకున్న సానా సతీష్ బాబు, గ్రామ ప్రజల ఐక్యతను అభినందిస్తూ, సుమారు రూ.7 లక్షల వ్యయంతో వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించారు.మంగళవారం జరిగిన కార్యక్రమంలో, సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరఫున రైతులకు రూ.7 లక్షల చెక్కును జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత,టిడిపి సీనియర్ నాయకులు తోట నవీన్,ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్,నాయకులు అరిగెల శ్రీనివాస్ (బున్నీ) అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, “ఇన్నేళ్లుగా ఎదురుచూస్తున్న మా కల నేడు నిజమైంది. ఇకపై ఎటువంటి ఇబ్బందులు లేకుండా మా పొలాలకు చేరుకోగలుగుతున్నాం,” అని ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల సంభవించిన తుఫాన్ సమయంలో కూడా వంతెన కారణంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం సాగిందని వారు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం సానా సతీష్ బాబు ఫౌండేషన్ చేపట్టిన ఈ సేవాత్మక కార్యక్రమంపై గ్రామ ప్రజలు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ న్యూటన్,చింతలపూడి అర్జున్, జున్నూరు బాబ్జి,హరి తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడను కలిసిన వంగా గీతా విశ్వనాథ్.





**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 11:**మాజీ మంత్రి,రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంను, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబును, మాజీ ఎంపి వంగా గీతావిశ్వనాధ్ మంగళవారం కిర్లంపూడి ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వంగా గీతా మాట్లాడుతూ రాజకీయాల్లో మంచి నిబద్ధత, గల నాయకుడిగా నేటికీ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు, పేరుపొందిన ఘనత ముద్రగడ పద్మనాభం గారికే దక్కుతుందన్నారు. ముద్రగడ ను కలిసిన వారిలో పిఠాపురం నియోజకవర్గం వైసిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఖాదీ బోర్డు వైస్ చైర్మన్‌గా కొమ్ముల కన్నబాబు

**- సన్మానించిన ఎమ్మెల్యే సత్యప్రభ**

**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 11 :**రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ ఇండస్ట్రీ బోర్డ్ వైస్ చైర్మన్‌గా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నేత కొమ్ముల తిరుపతి కుమార్ (కన్నబాబు) నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పీ. సిసోడియా సంతకం చేసిన ఆదేశాలు కన్నబాబుకు అందిన వెంటనే, ప్రత్తిపాడు పరిసరాల్లో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. తెలుగుదేశం పార్టీకి మూడు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న కన్నబాబు, పార్టీ శ్రేణుల్లో శ్రమజీవి నాయకుడిగా మంచి పేరు సంపాదించారు. ఆయన తెలుగు యువత అధ్యక్షుడు, కాకినాడ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు, అలాగే ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సేవలందించారు. ప్రస్తుతం కూడా కాకినాడ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సమాజ సేవా దృక్పథాన్ని గుర్తిస్తూ ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక పదవిని ఆయనకు కట్టబెట్టింది. నియామకం అనంతరం కన్నబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, “పార్టీ పట్ల కన్నబాబు చూపిన త్యాగం, కృషి ఫలించింది. ఆయన నియామకం ప్రత్తిపాడు ప్రజలకు గౌరవకరమైన విషయం,” అని అభినందించారు.

కన్నబాబును సన్మానించిన వారిలో యళ్ళ జగదీష్, వనపర్తి నాగేశ్వరరావు, మదినే దొరబాబు, అంబటి రాంబాబు, పోలిశెట్టి శ్రీను, దలే నవీన్, జువ్విన తిరుపతి రావు తదితరులు ఉన్నారు. వారు మాట్లాడుతూ, “ప్రత్తిపాడు నాయకుడిగా కన్నబాబు ఎదగడం మనందరికీ గర్వకారణం. గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ఆయన ప్రాధాన్యతనిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

# అధిక ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలి

* సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలపై జిజిహెచ్ స్పెషల్ ఆఫీసర్ స్పందించాలి

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 11:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టి యు సి అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ తమ జీతాల పెంపు, హక్కుల పరిరక్షణ కోసం రెండవ రోజు నిరసన ధర్నా కొనసాగించారు.ఈ ధర్నా కార్యక్రమం యూనియన్ అధ్యక్షుడు కె.వి. రామయ్య అధ్యక్షతన మంగళవారం ఆసుపత్రి మూడో గేటు వద్ద జరిగింది.ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ గౌరవాధ్యక్షుడు తోకల ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం రోజురోజుకీ పెంచుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పన, మరియు కాంట్రాక్ట్ ఒప్పందంలోని జీవో 138 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు.ప్రసాద్ మాట్లాడుతూ "సెక్యూరిటీ గార్డ్స్ చాలీచాలని జీతాలతో పని ఒత్తిడి భారాన్ని భరిస్తున్నారు. వారి శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయం. కనీస వేతనం, క్యాజువల్ లీవ్స్, జాతీయ పండుగ సెలవులు, మహిళా కార్మికులకు చీర కుట్టుకూలీ లాంటి న్యాయమైన హక్కులను వెంటనే అమలు చేయాలి," అని అన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇచ్చిన హామీ మేరకు ఎంవోయూ ఒప్పందంలోని నియమ నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి స్పెషల్ ఆఫీసర్ వెంటనే స్పందించి సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్ ద్వారా జీతాల పెంపునకు చొరవ చూపాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, ఎం. రాజేంద్రరావు, డేగల మధు, పితాని రమణ, శ్రీవల్లి, మీరాభి, అప్పారావు, వెంకటేష్, లోవ కుమారి, కాటూరి రాజు, దుర్గామణి, అప్పన్న శ్రీనివాస్, శ్రీదేవి, ప్రశాంతి, రమేష్, పద్మావతి, లక్ష్మీ, పైడ్రాజు, రత్నం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# మానవతా ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ -పేదవారికి అమూల్య సేవలు



**ఉంగుటూరు, పెన్ పవర్ నవంబర్ 11:** ఉంగుటూరు మండలంలో మానవతా మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వనచర్ల ఫంక్షన్ ప్లాజా వద్ద మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. భీమవరం విష్ణు డెంటల్ కాలేజీ మరియు రాజేశ్వరి లయన్స్ నేత్రాలయ నిడదవోలు వైద్య బృందాలు ఈ క్యాంప్‌లో సేవలు అందించాయి.

కంటి విభాగంలో మొత్తం 134 మందికి పరీక్షలు నిర్వహించగా, 22 మందిని ఉచిత కంటి శస్త్రచికిత్స కోసం రిఫర్ చేశారు. దంత విభాగంలో 120 మంది నమోదు చేసుకోగా, 85 మందికి ఉచిత చికిత్స అందించారు. మిగతా పేషెంట్లను ఆధునిక చికిత్స కోసం ఉంగుటూరులోని విష్ణు దంత వైద్యశాలకు రిఫర్ చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మానవత విస్తరణ అభివృద్ధి కమిటీ చైర్మన్ సాగిరాజు జానకిరామరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. జిల్లా కోశాధికారి, రీజియన్ చైర్మన్ పుప్పాల గోపి మాట్లాడుతూ మానవతా సంస్థ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలలో ముందుండే సంస్థ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షుడు కోనే వీరవెంకట సత్యనారాయణ, డాక్టర్ చైతన్య, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, గుణ్ణం బుల్లబ్బాయి, అడపా శ్రీను, పుసులూరి ప్రకాష్, గంజి రవి, పంతులు వెంకన్న బాబు, పుచ్చకాయల విష్ణు, గురువెల్లి రాజారావు, పాతూరు వంశీ, చిన్నం అనిల్, నత్త వెంకటేష్, ఇందేటి దేవధానం, కొట్టేటి శ్రీను, దొడ్డల గణేష్, నగెడ్డ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సర్కార్ సంస్కరణల వల్లే బ్యాంకులపై గ్రామీణులకు నమ్మకం: బిజెపి నేత ఉమ్మిడి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 11:** కేంద్ర సర్కార్ బ్యాంకింగ్ రంగంలో తీసుకువచ్చిన సంస్కరణ వల్ల బ్యాంకులపై గ్రామీణలకు సైతం నమ్మకం ఏర్పడిందని బిజెపి సీనియర్ నాయకుడు ఉమ్మిడి వెంకట్రావు అన్నారు. స్థానిక యూబిఐ కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107 వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శివ నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన 107 వ వార్షికోత్సవ సంబరాలలో ముఖ్య అతిథిగా యు వి ఆర్ గ్రూప్స్ ఆఫ్ కంపెనీ చైర్మన్, పూర్వ కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు పాల్గొని కేక్ కట్ చేసి ఆహ్వానితులకు, బ్యాంకు ఉద్యోగులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఉమ్మడి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బ్యాంకింగ్ రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. డిజిలైజేషన్, ప్రచారం మాధ్యమాల ద్వారా బ్యాంకింగ్ రంగంపై గ్రామీణ ప్రాంతాలకు చేరేలా ప్రభుత్వం అవగాహన కల్పించిందన్నారు. దీంతో గ్రామీణ లకు బ్యాంకింగ్ రంగంపై అపారం నమ్మకం ఏర్పడిందన్నారు. గత107 సంవత్సరాలు గా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ ప్రజలకు చిన్న మొత్తం పొదుపుతో ప్రజలకు ఎంతగానో సేవలు అందించింది అన్నారు. పొదుపు సంఘాలను ప్రోత్సహించిన యూబిఐ మహిళలకు మరింత చివరివైందన్నారు. మహిళా సాధికారతకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించిన సేవలను వెంకట్రావు ప్రశంసించారు. కుటీర పరిశ్రమల ప్రోత్సాహం, చిరు వ్యాపారులకు రుణాలుతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకాలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు యూనియన్ బ్యాంక్ అందించిన సహకారం అభినందనీయ మన్నారు. 107 సంవత్సరాల వార్షికోత్సవ సందర్భంగా యు బి ఐ అధికారులకు, సిబ్బందికి ఉమ్మిడి వెంకటరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా డాక్టర్. గోపు శ్రీనివాస్ రావు, ఊర కృష్ణ , యు బి ఐ ఫీల్డ్ స్టాఫ్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు .

# బాపట్ల బాలుడు రాజమండ్రిలో ప్రత్యక్షం

**తల్లిదండ్రులకు అప్పగించిన మహిళ స్టేషన్ పోలీసులు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 11:** ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల అప్పిగట్ల గ్రామం, వడ్డీ పాలెం చెందిన మైనర్ బాలుడు తన్నేరు ప్రభుదేవా ఇంటి నుంచి పెద్దలకు చెప్పకుండా రైలు లో రాజమహేం ద్రవరం వచ్చాడు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సి ఐ మంగాదేవి ఆధ్వర్యంలో శక్తి యూనిట్ టీం లను బాపట్ల ఎస్ఐ మైనర్ బాయ్ మిస్సింగ్ కేసు వివరాలను మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై అమీనా కు తెలిపారు. ఆ సమాచారం ఆధారంగా గౌతమి ఘాట్, పుష్కర్ ఘాట్,కోటిపల్లి బస్టాండ్ ,రాజమండ్రి రైల్వే స్టేషన్ వెతుకుతుండగా రాజమండ్రి రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ 1 లో అనుమానాస్పదంగా ఉన్న అబ్బాయి ని గుర్తించి విచారించారు . బాపట్ల నుండి వచ్చానని తాపీ పని కోసం మూడు రోజులైందని పేరు తన్నీరు ప్రభుదేవా (15) అప్పిగట్ల గ్రామం వడ్డీ పాలెం బాపట్ల జిల్లా అని చెప్పినట్లు తెలిపారు.ఆ అబ్బాయి బ్యాగ్ లో చెక్ చేయగా యూనిఫామ్, ఫోన్ ఉన్నది అతను ఇంటి నుంచి వచ్చేసినట్టు చెప్పాడు. ఆ అబ్బాయి ని తప్పిపోయిన అబ్బాయిగా నిర్ధారించ డమైనది. వెంటనే బాపట్ల ఎస్ఐ కి మిస్సింగ్ అబ్బాయి వివరాలు తెలియపరిచి వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి తల్లిదండ్రులను రప్పించి ఆ అబ్బాయి ని వారికి అప్పజెప్పమని సిఐ తెలిపారు.

# సుగమన రహదారుల అభివృద్ధికి విశేష కృషి



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సుగమన ప్రయాణం కోసం రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన మండలంలోని నర్సిపూడి వద్ద రాష్ట్ర రహదారి అభివృద్ధి నిధులు రూ. 3.85 కోట్లతో నూతనంగా నిర్మించనున్న నర్సిపూడి - వేదురుమూడి రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే రాష్ట్ర రహదారి అభివృద్ధి నిధులు రూ. 2.75 కోట్లతో చేపట్టనున్న జొన్నాడ - మండపేట రహదారి మరమ్మత్తు పనులను కొత్తూరు సెంటర్ లో ఆయన యంత్రాంగంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి పాలన అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మత్తు పనులు నిర్వహించామన్నారు. అలాగే కొన్నింటికి నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రామ స్థాయి మొదలుకుని రాష్ట్ర స్థాయి వరకూ ప్రతి రహదారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వైకాపా పాలనలో గుంతల రహదారులు వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు రోడ్ల అభివృద్ధి, మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు, రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయని, వాటన్నిటిని తిరిగి బాగు చెయ్యడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ మండలంలో రూ. 6.60 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ వి.సూర్యనారాయణ, ఏఈ వెంకటరమణ, ఎంపీడీవో ఏ.రాజు, తహసిల్దార్ ప్రకాష్ బాబు, టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు,మండల ప్రధాన కార్యదర్శి సలాధి నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ రాయుడు బాబ్జి, డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, మాజీ ఏఎంసీ చైర్మన్ దున్నే స్వామి నాయుడు, ఈదల నల్ల బాబు, పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:** రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఈనెల 26న హలో మాల-చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు సిద్ధాంతుల కొండబాబు అన్నారు. మంగళవారం ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో ఆంధ్ర మాల మహానాడు జిల్లా కార్యదర్శి దడాల చంద్రరావు, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు గంటా మనోహర్ దాస్ ఆధ్వర్యంలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల- చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సీఆర్పీ సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సీఆర్పీ సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన ఆర్మీ స్టేట్వర్కింగ్ ప్రెసిడెంట్ బోణీ సంజయ్ కుమార్,ఆంధ్రా మాల మహానాడు కార్యదర్శి వాడే సురేంద్ర,బహుజన ఆర్మీ నాయకులు బోణీ ప్రసాద్,ఆంధ్ర మాల మహానాడు మండల సెక్రటరీ వరిగేటి సుధాకర్,జొన్నాడ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు రొక్కాల బాలరాజు,పోలినాటి రమేష్,మండల దళిత సంఘాల నాయకులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్య అభివృద్ధికి మూలం-ఎమ్మెల్యే మద్దిపాటి







**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 11** యువత విద్య ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలరని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అన్నారు.

మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ఏపిసిసిఐ లో భాగంగా 11 కోట్ల వ్యయంతో నిర్మించబోయే ఎం.ఎస్.ఎం.ఈ ఇండస్ట్రియల్ పార్కు నూతన భవన సముదాయ నిర్మాణానికి (ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) మంగళవారం ఆయన ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత తో కలిసి భూమి పూజ చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ అనాదికాలంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్న గోపాలపురం నియోజకవర్గంను అభివృద్ధి చేయాలనేదే నా తపన అన్నారు. నిరుద్యోగతను రూపుమాపి యువతకు ఉపాధి కల్పించాలని తన సంకల్పానికి నేడు బీజం పడిందన్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు నాలుగు మండలాల్లో ఎక్కడ పరిశ్రమ పేర్లు ప్రస్తావించిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో ఎ%శీ%.ఎస్. ఎం.ఈ ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణానికి నాంది పలకడం గర్వంగా ఉందన్నారు.వారి సహకారంతో యువతకు భవిష్యత్తుపై ఆశలు కల్పించడమే తన సంకల్పం అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో పరిశ్రమల స్థాపనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. విద్యతోనే ఉపాధి అవకాశాలు చేరువవుతాయన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువతి యువకులు, విద్యపై దృష్టి పెట్టి నాణ్యమైన విద్యను అభ్యసించాలన్నారు. ఉపాధి రంగంలో ముందుకెళ్లాలంటే విద్య ఒక్కటే సరైన ఆయుధం అన్నారు. నేటి యువత ఉపాధికే పరిమితం కాకుండా పరిశ్రమల స్థాపన వైపు దృశ్య సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత మాట్లాడుతూ యువత మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక అజ్ఞానంతో కూడినటువంటి విద్యను అభ్యసిస్తే తొందరగా స్థిరపడే అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులుప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ చదువుల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ,తహసిల్దార్ సాయిప్రసాద్, ఎంపీడీవో జి.రాజ మనోహర్, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కొర్లపాటి రాము, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాకర్ల రామ తులసి, నూతంగి దొరబాబు, చెరుకుమిల్లి సొసైటీ అధ్యక్షులు గద్దె హరిబాబు , పడమట సత్యనారాయణ , సమన్వయ కమిటీ సభ్యులు వేములు నాగరాజు, హెూతా రాజబాబు, టిడిపి మండల యువజన విభాగం అధ్యక్షులు పసుమర్తి రాఘవ, జ్యేష్ఠ శ్రీధర్, గోపాలపురం పట్టణ పార్టీ అధ్యక్షులు భూ రెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ చాలా అవసరం-జొన్నలగడ్డ రాంబాబు





**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 11:**ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,
ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానవతా మండల చైర్మన్ రాంబాబు అన్నారు.మండలంలోని చిట్యాల గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు.ఏలూరు ఆశ్ర%శీ% ఆసుపత్రి సహకారంతో ఏర్పడి చేసిన ఈ శిబిరంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.రాజా మనోహర్,ఏఎస్వో జోడాల వెంకట,సీఆర్పీ కొయ్య నాగరాజు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాలు కాలువను పరిశీలించిన ఇరిగేషన్ ఎస్ ఈ గోపీనాథ్.





**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్, 11:**కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా ముక్కోలు బెడ్ రెగ్యులేటర్ వద్ద వాలు కాలువ వద్ద క్రాస్ బండ్ కొట్టుకుపోయింది. దీన్ని మంగళవారం ధవలేశ్వరం ఇరిగేషన్ ఎస్ ఈ గోపీనాథ్ పరిశీలించారు. జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అదేశాలు మేరకు ఏలేరు ప్రాజెక్ట్ ఏమిటి చైర్మన్ బస్వా వీరబాబు తో కలిసి ఏలేరు వాలు కాలువ వెంబడి ఉన్న గట్లను శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే నెహ్రూ ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందన్నారు . ఇరిగేషన్ డి ఈ, రవికుమార్ ను కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ముక్కోలు గ్రామ సర్పంచ్ జ్యోతుల రాంబాబు ఇరిగేషన్ ఏఈ, వై శ్రీనివాస్ అనపర్తి సూరిబాబు తదితరులు ఉన్నారు.

# శ్రీ జనార్ధన స్వామి వారి దర్శనానికి ఇతర రాష్ట్రాలనుండి పోటేత్తిన భక్తులు





**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:**ఉమ్మడి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు.కార్తీకమాసం విశిష్టతను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని ఉన్న వివిధ ప్రాంతాలైన కోరుకొండ, విజయవాడ, హైదరాబాద్ నగరాలనుండి భక్తులు విచ్చేసి మండల కేంద్రమైన ఆలమూరులోని వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత జనార్దన స్వామి వారిని దర్శించుకున్నారు.వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు స్వాగతించి గా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారాణల మధ్య భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయ విశిష్టతను స్థానిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రాచీన చరిత్ర కలిగి నారద మహామునిచే ప్రతిష్టించబడ్డ ఈ దేవాలయ గొప్పతనాన్ని ప్రసార మాధ్యమాల్లో తెలుసుకున్నామని మహిళలు వ్యాఖ్యానించారు. స్వయంభుగా వెలసిన జనార్ధన్వామిని దర్శించుకోవడం ఆనందంగా భావిస్తున్నానని భక్తులు తెలిపారు.

# పారిశ్రామిక రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత





**ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప**

**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 11 :** జిల్లాలో ఉన్న ప్రత్యేక వనరులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి పెదఈర్లపాడు నుంచి కాకినాడ జిల్లాలో నాలుగు ఎంఎస్ఎంఈలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. జిల్లా పరిశ్రమలు, ఏపీఐఐసీ ఆధ్వర్యంలో స్థానిక ఏడీబీ రోడ్డులో మంగళవారం నిర్వహించిన పరిశ్రమలు – ఉపాధి కల్పన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కూడా పెట్టుబడుల నిమిత్తం విదేశాల్లో పర్యటించారన్నారు. ఈ పర్యటనల ద్వారా రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నారని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 7.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నట్లు ఆయన తెలిపారు. డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకమనే విషయాన్ని గుర్తించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో రాష్ట్రంలో అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళు_ందన్నారు. కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా పాలసీలు తీసుకొచ్చి సబ్సిడీలు కూడా అందిస్తూ పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ అవకాశాన్ని పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 22 జిల్లాల్లో ప్రారంభిస్తున్న ఎంఎస్ఎంఈలలో భాగంగా మన జిల్లాలో నాలుగు పరిశ్రమలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధిని కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేలా వివిధ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారన్నారు. రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తుందని, అమరావతికి క్వాంటం వ్యాలీ, విశాఖపట్టణానికి ప్రసిద్ధ గూగుల్ వంటి ప్రసిద్ధ సంస్థలు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందని, రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకువచ్చే లక్ష్యంతో ఈ నెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో 45 దేశాల ప్రతినిధులతో పెద్ద ఎత్తున సమ్మిట్ నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, కూటమి నాయకులు నిమ్మకాయల రంగనాగ్, బోళ్ళ వెంకటరమణ, రంధి సత్యనారాయణ, తూతిక రాజు, నూనె రామారావు, అడబాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దాలిపాడు ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సివిల్ సర్వీసెస్ అధికారులు





**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 11:** మండలంలో పర్యటిస్తున్న ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులు మంగళవారం దాలిపాడు ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.

దాలిపాడు లో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిల యొక్క కల్చరల్ ఏక్టివిస్ ను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినిలతో పాటు దింసా నృత్యంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందుచున్న సౌకర్యాలని అడిగి తెలుసుకున్నారు. ట్రైనీ అధికారులందరికీ అల్పాహారం అందించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు సివిల్ సర్వీసెస్ అధికారులను సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో సివిల్ సర్వీసెస్ అధికారులు గ్రూప్ ఫోటో తీయించుకున్నారు. విద్యార్థినుల, ఉపాధ్యాయుల అభిమానానికి అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాలిపాడు సర్పంచ్ కే.వెంకయ్యమ్మ, ఎంపీటీసీ వలాల విశ్వమ్మ,ఎంపీడీవో కే.బాపన్న దొర, మండల తహసిల్దార్ పి. వేణుగోపాల్, పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు, దాలిపాడు సచివాలయం ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అత్యవసరంలో శక్తి యాప్ మహాయుధం



* **అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి**

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 11:**మహిళల పాలిట శక్తి యాప్ అత్యవసర సమయాల్లో మహా ఆయుధంగా ఉంటుందని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి నరసింహమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సీఐ నరసింహమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలికల రక్షణ కోసం ప్రతి పాఠశాలలోనూ శక్తి టీం ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా యాంటీ ర్యాగింగ్ నివారించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు నిషేధమని చట్టాన్ని ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పమన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి రవాణా వినియోగం వంటి వాటికి యువత దూరంగా ఉండాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మహర్షి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలి-ప్రసంగి రాజు




**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 11**

గ్రామపంచాయతీలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా స్థానికంగా ఉండే అధికారులు కృషి చేయాలనిఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల పంచాయతీ వనరుల జిల్లా ట్రైనింగ్ మేనేజర్ జి ప్రసంగి రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో మండలంలోని గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ వనరుల పెంపు రికార్డు నిర్వహణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. కేవలం ఆర్థిక సంఘం నిధులు, ఇంటి పన్నులు, కుళాయి పన్నుల పై వచ్చే ఆదాయంతోనే పంచాయతీని నడపడం కాదని, గ్రామంలో ఆదాయ వనరులు అన్వేషించి వాటి ద్వారా పంచాయతీ ఆదాయం పెరిగే విధంగా చూడాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న వసతులు, వనరులను తెలుసుకొని వాటి ద్వారా ఆదాయ మార్గాలను అన్వేషించాలన్నారు. ఇలా చేయడం వల్ల గ్రామాల్లో ఉన్న సమస్యలను స్థానికంగా వచ్చే ఆదాయంతో తామే పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# కోనసీమలో భారీ పంట నష్టం

★ రైతులకు తక్షణ సహాయం అందించాలని మాజీ ఎంపీ డిమాండ్..



**ఆలమూరు, పెన్ పవర్ నవంబర్ 11:**ఇటీవల సంభవించిన వరదలు, గాలివానల కారణంగా విస్తారంగా పంట నష్టం చోటుచేసుకున్న నేపథ్యంలో, రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎంపీ చింతా అనురాధ మీడియా ముఖంగా డిమాండ్ చేశారు.జిల్లాలో సుమారు 73 వేల ఎకరాల వరి, తోట పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఇది చిన్న నష్టం కాదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. హార్టికల్చర్ పంటలతో పాటు పలు రకాల వ్యవసాయ ఉత్పత్తులు నాశనం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృందానికి రైతులు తమ నిజమైన స్థితిని వివరించగా, బృందం సానుకూలంగా స్పందించిందని మాజీ ఎంపీ పేర్కొన్నారు. సాధారణంగా ఈ విధమైన పర్యటనలు ఆలస్యంగా జరుగుతాయని, అయితే ఈసారి కేంద్ర బృందం వేగంగా స్పందించడం ద్వారా ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న చిత్తశుద్ధి తెలుస్తోందని చెప్పారు.రైతులకు నష్టపరిహారం చెల్లింపులు కూడా అదే వేగంతో జరగాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. మొందా సైక్లోన్ నష్టం తర్వాత రైతులు బిత్తరపోతున్నందున ప్రస్తుత ప్రభుత్వం త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.కోస్తా ప్రాంతాల్లో తరచుగా వరద ముప్పు ఎదురవ్వడానికి ప్రధాన కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగా పని చేయకపోవడమేనని మాజీ ఎంపీ పేర్కొన్నారు. వాటిని శుభ్రం చేయకపోవడం వల్లన్నీ పంటల నష్టం తీవ్రతను పెంచుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా భవిష్యత్తులో రైతులను కాపాడవచ్చని ఆమె సూచించారు.

# ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషిచేస్తున్న ప్రజా నాయకుడు

★ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబరు 11:**నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ప్రజాలకు నిత్యం అందుబాటులో ఉండి,
పేదల కోసం నీతినిజాయితీతో పనిచేస్తున్న ప్రజల నాయకునిగా తనదైన ముద్రవేసుకున్న పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణపై వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు
అవగాహన లేని ఆరోపణలు చేయడం దారుణమని రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరక్టర్ శిరిగినీడి
వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి
అన్నారు. కొర్లపాటివారిపాలెంలో మండల పార్టీ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కూటమి
నాయకులు వైసిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గన్నవరపు శ్రీనివాసరావు ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పే వరకూ ఆయన పాల్గొనే కార్యక్రమాలను అడ్డుకుంటామని
హెచ్చరించారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ నాయకుల అండతో జరిగిన అవినీతి విషయాన్ని తెలుసుకోవాలని మండిపడ్డారు. మొబైల్ డిస్టిబ్యూటింగ్ యూనిట్ వాహనాల మంజూరిలో నూ, పదవుల పంపకంలో అవినీతి జరిగిన విషయం మర్చి అవగాహన లేకుండా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సరికాదాని హెచ్చరించారు. వెంటనే ఎమ్మెల్యే కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేసారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్లు అరిగెల సూరిబాబు, సుంకర గణపతిరావు,
అల్లాడ రవి, ఏఎంసీ వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, ఎమ్ పిటిసి వాకపల్లి దొరబాబు, డిసి వైస్ చైర్మన్ అక్కిశెట్టి ప్రసాద్, కూటమి నాయకులు
అరిగెల బలరామమూర్తి, పెదపూడి శ్రీనివాసరావు,
మైపాల తాతాజీ, మట్టపర్తి సోమేశ్వరరావు, సుంకర బాలాజీ,
నాగాబత్తుల సుబ్బారావు, కొర్లపాటి గోపి, రవణం రాము, నేదునూరి పెద్దిరాజు, కత్తుల బాబులు, పితాని కేశవరావు, కొప్పినీడి ఈశ్వర రావు, గుబ్బల రమణ, వంగా చిన్నా, కొల్లూరి శివ, పితాని రామకృష్ణ, దాసరి శ్రీ నివాసరావు, పత్తి దత్తుడు, బండారు అబ్బులు, పితాని శ్రీ నివాసరావు, బొరుసు రాజా, వక్కపట్ల సుబ్రహ్మణ్యం, వక్కపట్ల ఆదిత్య, మట్టపర్తి బులిస్వామి, ములపర్తి రమేష్
బిజెపి నాయకులు కముజు శ్రీ నివాసరావు, అయ్యగారి శ్రీనివాసరావు,
తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని మొంథా తుఫాన్ పంట నష్టం పరిశీలించిన కేంద్ర బృందం





**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:**ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా మండలంలోని దెబ్బతిన్న పంట నష్టంపై కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మండలంలోని పెనికేరు గ్రామంలో మంగళవారం సెంట్రల్ అగ్రికల్చరల్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ కె.పొన్ను స్వామి, సిడబ్ల్యుసి డైరెక్టర్ శ్రీనివాసు బైరి, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తి సింగ్, మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా, విసి అండ్ ఎండి ఎస్.ఢిల్లీ రావు, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఏఎన్జిఆర్ఏయు పి.సత్యనారాయణలతో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ లు పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుండి డిప్యూట్ అయిన నాలుగు సభ్యుల బృందాలు ఆలమూరు మండల పరిధిలో పెనికేరు గ్రామంలో వరి పంటకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా పరిశీలించినట్లు వెల్లడించారు. ఎలక్ట్రిసిటీ, అగ్రికల్చర్ విభాగాల నిపుణులతో కలిసి పెనికేరు, ఆలమూరు ప్రాంతాల్లో పంట నష్టం స్థితిని క్షేత్రస్థాయిలో చూసి అవగాహన చేసుకున్నారు. అలాగే జిల్లాలో సుమారు 71,000 ఎకరాల్లో వరి పంట, 2,500 ఎకరాల్లో అరటి తోటలతో పాటు ఇతర హార్టికల్చర్ ప్లాంటేషన్లకు కలిగిన నష్టాలను కేంద్ర బృందం పరిశీలించి, తర్వాత సంబంధిత శాఖ అధికారుల ద్వారా అందించిన సమాచారం వారికి వివరించినట్లు తెలిపారు. మొంథా తుఫాను సమయంలో తీసుకున్న ఏర్పాట్లు, విద్యుత్ సేవ పునరుద్ధరణ వేగం, ఇతర సహాయక చర్యలు రైతులకు పంపిణీ చేసిన విధానాలు వారికి వివరించినట్లు కలెక్టర్ తెలిపారు . పంట నష్టం తీవ్రత, దానివల్ల రైతులు ఎదుర్కొన్న కష్టాలు, మిల్లింగ్ సమయంలో కలిగే నష్టాల వివరాలను బృందానికి వివరించినట్లు కలెక్టర్ మహేష్ కుమార్ మీడియాకు తెలిపారు. కేంద్ర బృందం ఈ సమాచారం మేరకు వివరాలను స్వీకరించి సానుకూల స్పందన అందించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలియజేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తక్షణమే తీసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అనంతరం రైతులు బృందంతో మాట్లాడుతూ ధాన్యం ఎకరానికి 40 బస్తాలు దిగుబడి వచ్చే వరి పంట, ఇప్పుడు 20 బస్తాలు మాత్రమే దిగుబడి అవ్వడంతో తాము భారీగా నష్టపోయామన్నారు. ప్రభుత్వం త్వరతగతిని ఆదుకొనేల చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందానికి తమ విజ్ఞాపన పత్రాన్ని తమ నాయకులతో కలిసి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.శ్రీకర్, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు, జిల్లా సహాయ వ్యవసాయ అధికారి ఏ.రాజశేఖర్, ఏడిఏ సిహెచ్.కె.వి.చౌదరి, ఎంపీడీవో ఏ.రాజు, తహసిల్దార్ ప్రకాష్ బాబు, ఏవో బి.మీనా, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ ఆఫీసులో ఐజీ అశోక్ కుమార్ వార్షిక తనిఖీ

పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్
రోడ్డు ప్రమాదాలు, గంజాయిపై ప్రత్యేక చర్యలు






**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 11 :**
వార్షిక తనిఖీలో భాగంగా ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్ మంగళవారం ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కూడా ఉన్నారు. ప్రత్తిపాడు చేరుకున్న ఐజీ అశోక్ కుమార్‌కు పోలీస్ అధికారులు స్వాగతం పలికి, పోలీస్ గార్డ్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఐజీ అశోక్ కుమార్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సర్కిల్ పరిధిలో మేజర్ ఇష్యూస్ ఏమీ లేవని, రొటీన్ క్రైమ్స్‌ను వెంటనే పరిష్కరించడం జరుగుతోందని తెలిపారు.
చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించి, తక్షణమే రౌడీ షీట్లు ఓపెన్ చేయాలని ఐజీ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఏలూరు రేంజ్ పరిధిలోని జాతీయ రహదారిపై ప్రతిరోజూ ఒక ఎస్సైతో పెట్రోలింగ్ నిర్వహించాలని ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. రాత్రిపూట ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్లపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. గంజాయి రవాణా చేసేవారు, విక్రయించేవారు, సాగు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 'గుడ్ టచ్', 'బ్యాడ్ టచ్', సోషల్ మీడియా వేధింపుల వంటి అంశాలపై బాల బాలికలకు శక్తి టీం లతో పాటు స్థానిక ఎస్సైలతో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం ఎస్సైలు ఎస్ లక్ష్మి కాంతం, ఎన్ రామలింగేశ్వరరావు, ఎల్ ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీల పురోభివృద్ధికి నూరుశాతం పన్నులు

జిల్లా పంచాయతీ రాజ్ అధికారి శాంత లక్ష్మి.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:**నూరు శాతం పన్నులు వసూలుతో పంచాయతీల పురోభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి డి.శాంత లక్ష్మి అన్నారు. మండలంలోని చొప్పెల్ల పంచాయతీని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కార్యదర్శిని పంచాయతీకి సంబంధిత రికార్డులు, జరిగిన పనుల తీరు, శానిటేషన్, డ్రైనేజ్ క్లీనింగ్ వంటి అంశాలపై క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ వ్యవస్థలో పనిచేసే సిబ్బంది విధులలో పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే వసూలు చేసిన పన్నులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అకౌంట్ నందు జమ చేయాలని అన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించవద్దని విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. వ్యవస్థ పనితీరులో ఎక్కడ వెనుకబాటు తనం చోటు చేసుకోకూడదని సిబ్బందికి సూచించారు. గ్రామంలో త్వరితగతన నూరు శాతం పన్నులు వసూలు చేయాలని కార్యదర్శి కి ప్రత్యేకంగా వివరించారు. అనంతరం సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.వెంకటలక్ష్మి, గుమస్తా శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కాలేజీల బస్సులపై తనిఖీలు నిర్వహించండి -ప్రమాదాలను అరికట్టండి



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 11:**
కాకినాడలో మంగళవారం సాయంత్రం సాంబమూర్తి నగర్ సమీపంలో జరిగిన దుర్ఘటన స్థానికులను కలచివేసింది. శ్రీ చైతన్య కాలేజీ బస్సు అదే కాలేజీకి చెందిన ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థి కంబాల యువన్ శంకర్ను ఢీకొట్టడంతో అతడు మృతి చెందాడు.ఈ సంఘటనపై బుధవారం ఉదయం మృతుని కుటుంబ సభ్యులు, దుమ్ములిపేట పెద్దలు, మాజీ కార్పొరేటర్లు, విద్యార్థులు కలిసి ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, యువ శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆందోళనకు ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రైవేట్ కాలేజీలు విద్యార్థులపై లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా, వారి భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కాలేజీ బస్సుల్లో సగటున 40 మందికి పైగా విద్యార్థులు ప్రయాణిస్తారు. వారి ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటాయి. కానీ తక్కువ వేతనాలు ఇచ్చి, వయసు పైబడిన వారితో డ్రైవింగ్ చేయించడం ప్రమాదాలకు దారితీస్తోంది," అని అన్నారు. ప్రసాద్ మరింతగా మాట్లాడుతూ, "యువన్ శంకర్ మృతి వంటి ఘటనలు ఇక జరగకుండా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ప్రైవేట్ కాలేజీల బస్సులపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. అనర్హ డ్రైవర్లను నియమించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు.ప్రైవేట్ యాజమాన్యం లాభాల పైనే దృష్టి పెట్టి విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతోందని ఆయన విమర్శించారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్ ఎంపిక, వేతన విధానం, వాహనాల పరిస్థితిపై క్రమం తప్పని తనిఖీలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అగ్నిభాదితులకు ఆర్థికసహాయం అందజేత

-టేకులబోరు,ఉపాధ్యాయులు,విద్యార్థులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.11**
మండలంలోని సీతంపేటగ్రామంలోఇటీవల జరిగిన అగ్ని ప్రమాదానికి గురైనగృహాల అగ్నిభాదితులు ముత్యాల జయలక్ష్మి,కోట్లరమణయ్య వారి గృహాలుపూర్తిగా అగ్నికు ఆహుతికావడంతో సర్వంకోల్పోవడం జరిగింది.ఈవిష యం తెలుసుకున్న కూనవరంమండలంలోని టేకులబోరు విక్టోరియా మాంటిస్సోరి హైస్కూల్,ఉపాధ్యాయులు విద్యార్థులుమంగళవారం అగ్నిభాదితులకు ఆర్థిక సహాయంగా బియ్యం,కందిపప్పు,మంచినూని,సబ్బులు, దుస్తులుకూరగాయలు నిత్యవసర సరుకులు,అందజేశా రు.అగ్నిభాదితుల ఒక్కొక్క కుటుంబానికి మూడువేల నూటయాభై రూపాయలు రెండుకుటుంబాలకు ఆరువేల మూడువందల పద్నాలుగురూపాయలు ఆర్థికసహాయం గాఅంజేశారు.సీతంపేట అగ్నిభాదితులు ఉపాధ్యాయు లకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.



# చిన్న పరిశ్రమల ద్వారా గిరిజన యువతకు ఉపాధి





**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్**

**గంగవరం, పెన్ పవర్,నవంబర్ 11 :** ఏజెన్సీలో యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.
మంగళవారం గంగవరం మండలం గంగవరం గ్రామంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎమ్మెస్ ఎం ఈ) డెవలప్మెంట్ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా
చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి నుండి గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో మినీ పరిశ్రమల పార్కు శిలాపలక ఆవిష్కరణ వచ్చువల్ ద్వారా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా గంగవరం మండలం ఏటి పల్లి గ్రామంలోని మినీ పరిశ్రమల పార్కు శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు అచ్యుత బేబీ రత్నం ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఈ ప్రాంత గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ ద్వారా మినీ పరిశ్రమలు ఏర్పాటు చేయుట కొరకు సుమారు 20 ఎకరాల భూమిని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ఏటి పల్లి గ్రామంలో మినీ పరిశ్రమలు ఏర్పాటు అయిన తర్వాత చాలామంది గిరిజన యువతి యువకులకు ఉపాధి కల్పించవచ్చని ఆయన అన్నారు. ఈ పరిశ్రమలు ఏర్పాటు అయిన తర్వాత ఈ ప్రాంత యువతి యువకులకు ముందుగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ మినీ పరిశ్రమలు ఏర్పాటు కొరకు గిరిజన యువతి యువకులకు లీజు, అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేయవచ్చని ఆయన అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చేయుటకు తహసిల్దార్లు, ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మా గంగవరం మండలం ఏటి పల్లి గ్రామంలో మినీ పరిశ్రమల పార్క్ రావడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. గంగవరం మండలంలో కొన్ని పర్యటక ప్రాంతాలును అభివృద్ధి పరచి ఈ ప్రాంత గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అదేవిధంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మా మండలంలో ఎక్కడికక్కడ తారు రోడ్లు వేయాలని అదేవిధంగా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. జడ్పిటిసి సభ్యురాలు అచ్యుత బేబీ రత్నం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు సద్వినియోగపరుచుకుని అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. ఈ ప్రాంత గిరిజన యువతి యువకులకు మినీ పరిశ్రమల వలన ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఈ మినీ పరిశ్రమల పార్కు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆమె అన్నారు. ఈ ప్రాంత మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అదేవిధంగా ఈ మినీ పరిశ్రమల పార్కులో ఏ ఏ పరిశ్రమలలో ఏర్పాటు చేయాలో ముందుగా ఒక నిర్ణయం తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ జనరల్ డి. ఎన్. వి. రమణ,వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచులు సోడి మల్లికార్జున రావు దొర, కలుముల అక్కమ్మ, సారపు కామరాజు,యంపిటిసి పండ ఆదినారాయణ,తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు,డిప్యూటీ తహసిల్దార్ స్వామి,ఎంపీడీవో లక్ష్మణరావు, ఈవోపీఆర్డి నర్సింగరావు,ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రకాష్, సిడిపిఓ సుచరిత అనంత లక్ష్మి, స్థానిక నాయకులు పల్లాల వెంకటరెడ్డి, కొత్తపల్లి చిన్న నీలమ్మ, వీఆర్వోలు, మహిళ సంఘాలు, ఆశా వర్కర్లు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో పరిశ్రమల శంకుస్థాపన-రాష్ట్ర పారిశ్రామిక రంగానికి నూతన ఊపు





**రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలే బలం – మంత్రి నారాయణ**

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 11:**రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పిస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ అన్నారు. కాకినాడ జిల్లాలో పలు పరిశ్రమల శంకుస్థాపనలతో పాటు, ఉపాధి కల్పన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కాకినాడ యాంకరేజ్ పోర్ట్‌లో జిల్లా పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా కాకినాడ జిల్లాలో నాలుగు ఎంఎస్‌ఈలకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి నారాయణ పెద్దాపురంలోని సంతోషిమాత కారుగేటర్స్, తునిలోని ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, కాకినాడ పోర్టులోని మ్యాట్ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ
మంత్రి నారాయణ ః“గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. లా అండ్ ఆర్డర్ సరిగా లేకపోవడం వల్ల పెట్టుబడిదారులు వెనుకంజ వేశారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు సురక్షిత వాతావరణం కల్పిస్తోంది,” అని తెలిపారు.“ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ విదేశీ పర్యటనల ద్వారా 10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగా, వాటి ద్వారా 7.5 లక్షల ఉద్యోగాలు లభించను న్నాయి,” అని ఆయన వివరించారు.
“రాష్ట్ర భవిష్యత్తు పరిశ్రమలపైనే ఆధారపడి ఉంది. అందుకే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో సీఎం ముందుకు వెళ్తున్నారు. కాకినాడ జిల్లాలో ఉన్న ప్రత్యేక వనరులను పరిశ్రమల అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలి,” అని మంత్రి నారాయణ సూచించారు.
జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ః
“గత ఆరు నెలలుగా పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు ఏవీ పెండింగ్‌లో లేవు. ప్రతి నెల సమీక్షలు నిర్వహించి అనుమతులు వేగవంతంగా మంజూరు చేస్తున్నాం,” అని తెలిపారు.
ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ః
“కూటమి ప్రభుత్వం అభివృద్ధిని ఒక్క ప్రాంతానికి మాత్రమే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తోంది. కాకినాడలో రోడ్లు, రవాణా సదుపాయాలను మెరుగుపరిస్తే వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతుంది,” అని అన్నారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ “రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ వంటి సంస్థలను తీసుకురావడం విశేషం,” అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ః
“రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధితో పాటు ఉపాధి కల్పనకు కూడా ప్రాధాన్యత ఇస్తోంది. కాకినాడ పోర్టు అభివృద్ధి ద్వారా జల రవాణా విస్తరిస్తే జిల్లాకు మరింత ప్రగతి సాధ్య మవుతుంది,” అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, పరిశ్రమల శాఖ జీఎం చింతగంటి గణపతి, కాకినాడ పోర్టు అధికారి ధర్మశాస్త్ర, మరియు పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యానికి మద్దతు ధరతో కొనుగోళ్లు






**లక్ష్యాన్ని మించి సేకరణకు చర్యలు చేపట్టాలి : మంత్రి నారాయణ**

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 11:**రైతుల ఖరీఫ్ ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ, నిర్దేశిత 3 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యాన్ని మించి కొనుగోళ్లు జరగేలా పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విధాన గౌతమి సమావేశ హాలులో జరిగిన జిల్లా సమీక్షా కమిటీ 5వ సమావేశంలో మంత్రి నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, ఎంఎల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
జిల్లా కలెక్టర్ షణ్మోహన్ గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను వివరించారు.
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన’ కింద ఇప్పటివరకు 12.428 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 2200 రూఫ్‌టాప్ యూనిట్లు ఏర్పాటు చేసినందుకు కాకినాడ జిల్లా రాష్ట్రవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉందని మంత్రి నారాయణ అభినందించారు.
అలాగే 72 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్ పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.
ఎంఎల్ఏల సూచనల మేరకు ఏలేరు ప్రాజెక్ట్ ఇరిగేషన్ పనులకై రూ.18 కోట్లు, రాబోయే గోదావరి పుష్కరాల దృష్ట్యా ఘాట్ల అభివృద్ధికి రూ.55 లక్షలు, ఉప్పాడ%–%కోనపాపపేట సముద్రతీర కోత నివారణకు రూ.16 కోట్ల రాతి రక్షణ గోడ నిర్మాణం ప్రతిపాదన కూడా కలెక్టర్ వివరించారు.ధాన్యం సేకరణలో 2.24 లక్షల ఎకరాలలో సాగు, 5.92 లక్షల టన్నుల దిగుబడి అంచనా, అందులో 5 లక్షల టన్నులు మార్కెట్‌కు రానున్నాయని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ తెలిపారు. 3 లక్షల టన్నుల సేకరణ లక్ష్యంతో 20 మండలాల్లో 269 %ఖ్రాజ%లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.మంత్రి నారాయణ మాట్లాడుతూ “రైతులకు మద్దతు ధర కల్పిస్తూ లక్ష్యాన్ని మించి కొనుగోళ్లు జరగాలి. గోను సంచులు, కూలీలు, వాహనాలు, %ఖ్రాజ% కిట్లు సమృద్ధిగా అందుబాటులో ఉండాలి,” అని అధికారులను ఆదేశించారు.అలాగే మున్సిపాలిటీలలో లెగసీ వ్యర్థాల తొలగింపు, హౌసింగ్ జియోట్యాగింగ్, లబ్ధిదారుల గృహప్రవేశాలు, స్మార్ట్ సిటీ పనుల వేగవంతం, పుష్కరాల సదుపాయాల అభివృద్ధి, జల్ జీవన్ మిషన్ పనుల తనిఖీలు వంటి అంశాలపై కూడా సమీక్ష జరిగింది.ఎంఎల్ఏలు , ప్రజాప్రతినిధులు రోడ్డు మరమ్మత్తులు, పట్టణ విలీనాలు, సహకార బ్యాంకుకు ఆర్థిక సహాయం, స్మార్ట్ సిటీ పనుల పూర్తి వంటి అనేక అంశాలపై సూచనలు చేశారు.డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పునరుద్ధరణ కోసం రూ.1000 కోట్ల షేర్ క్యాపిటల్ అసిస్టెన్స్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## బొడ్డు రాకతో కష్టపడిన వారికి పదవులు..

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు..**



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 11:** రాజానగరం నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి రాకతో తెలుగుదేశం పార్టీ లో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు రాష్ట్ర జిల్లా మండల స్థాయిలో పదవులు లభించాయి అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డైరెక్టర్లుగా నియమించబడిన గంగిశెట్టి చంటిబాబుకు, నిలపాల అరవ రాజు కు బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో తనకాల నాగేశ్వరరావు చిరు సత్కారం చేశారు. రాజానగరం నియోజకవర్గంలో ఎప్పుడు ఇన్ని పదవులు రాలేదని ఇన్ని పదవులు వచ్చినందుకు బొడ్డు వెంకటరమణ చౌదరి కు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కంటే కేశవరావు, గంగిశెట్టి చంటిబాబు,నిలపల అరవ రాజు,దూది కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమలో కొలువుతీరి నఏకాదశ రుద్రులు భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 11:**కోనసీమలో ప్రఖ్యాత గాంచిన ఏకాదశ రుద్రుల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసం పురస్కరించుకొని ఆలయాలలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.
శ్రీ వాసు దేవానంద భారతి స్వామి వక్కలంక గ్రామం చెందిన స్వామి ఈరోజు ఏకాదశి రుద్రుల ఆలయాలను దర్శించుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయాల్లో లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## మోర్త తాతరావు కుటుంబాన్ని పరామర్శించిన మురారి రవికుమార్



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 11 :**దళిత నాయకుడు మోర్త తాతారావు కుటుంబాన్ని దళిత ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షులు మురారి రవికుమార్ మంగళవారం పరామర్శించారు.తాతారావు తండ్రి మోర్త ఆనందరావు ఇటీవల సోమవారం గ్రామంలో కారు ఢీ కొట్టిన సంఘటనలో దుర్మరణం చెందిన నలుగురిలో ఆనందరావు ఒకరు. విషయం తెలుసుకున్న మురారి రవికుమార్ తాతారావు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా మురారి రవికుమార్ మాట్లాడుతూ కారు ప్రమాదంలో మృతి చెందిన వారంతా దళితులు కావడమే కాకుండా, రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబస్తులని వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ప్రమాదానికి కారుకులైనటువంటి వాహన యజమాని కూడా బాధిత కుటుంబంలను ఆదుకోవాలన్నారు.సంఘటన జరిగిన వెంటనే విషయం తెలుసుకున్న జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సంఘటనా స్థలానికి చేరుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఫోన్లో మాట్లాడి చనిపోయిన కుటుంబాలకు మట్టి ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి 25 వేల రూపాయలను జిల్లా కలెక్టర్ ద్వారా ఇప్పించడం హర్షనీయమన్నారు.

## పాఠశాలలు ప్రాంతాలు గ్రామాల్లో శానిటేషన్



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 11:**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంటు వ్యాధులు శోకుండా పంచాయతీ సర్పంచ్ అధికారులు గ్రామాల్లో శానిటేషన్ నిర్వహించారు. మండలంలోని తొండవరం గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాలు పరిసరాలను పరిశుభ్రత కు అధిక ప్రాధాన్యతను ఇస్తూ సర్పంచ్ పేరాబత్తుల దొరబాబు, కార్యదర్శి లోవబాబు లు గ్రామంలో అన్ని ప్రాంతాలను పూర్తిగా శానిటేషన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రాంతాలలను పూర్తిగా శానిటేషన్ చేసారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న సర్పంచ్ దొరబాబు ను గ్రామస్తులు కొనియాడారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com